VISALAANDHRA VIJAYAWADA-Phone No. 376

4 పేజీలు ఒక అణా రిజిష్టరు నెం A 193

"ఫర్ ఎ లాస్టింగ్ పీస్ - -
- - ఫర్ ఎ పీపుల్సు డెమాక్రసీ"
[ప్రపంచంలోని 19 భాషలలో ప్రతివారం వెలువడే కామిన్‌ఫారం పత్రిక]
ఇంగ్లీషునుంచి. సంవత్సర చందా 4 రూపాయలు మాత్రమే
ఈక్రింది అడ్రసుకు ఎదాపంపితే పరదేశీయులు కూడా నేరుగా నుంచి మీకు పోస్టు చేయబడుతుంది.
పీపుల్సు పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్,
ఖన్నా బిల్డింగ్, ఇర్విన్ హాస్పిటల్ ఎదుట, న్యూఢిల్లీ.

విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ: మంగళవారం మార్చి 6; 1956 ★ సంచిక 346

పాఠ్య పుస్తకాల ప్రచురణ జాతీయం చేయడం ఇప్పుడు సాధ్యం కాదట

కర్నూలు, మార్చి 5

మధ్యప్రదేశ్ కమిటీ సిఫారసు ప్రకారం పాఠ్య పుస్తకాల ప్రచురణను జాతీయం చేయడం ఈ సంవత్సరానికి సాధ్యంకాదని నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ శ్రీ గోపాలరెడ్డిగారు తెలియజేశారు.

'ప్రజలకు సౌకర్యాలు కల్గించాలనే దృష్టి ఈ బడ్జెట్‌లో లేదు'

ఆంధ్ర శాసనసభలో చర్చ ప్రారంభించుతూ ప్రతిపక్షం తరపున శ్రీ పిల్లలమర్రి వేమన్న

భారీపరిశ్రమల అభివృద్ధికి అవకాశం కల్గించ నందుకు పలువురి నిరసన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మార్చి 5

ఆదాయ వ్యయాలను ఎల్లా సరిపుచ్చాలి? లోటును ఏ విధంగా భర్తీ చేయాలి? అనే దృష్టితప్ప ప్రజలకు సౌకర్యాలు ఏవిధంగా కల్గించాలనే దృష్టి ఈ బడ్జెట్‌లో లేదని నేను ప్రతిపక్షంతరపున శాసనసభ చర్చ ప్రారంభించుతూ కమ్యూనిస్టుపక్ష ఉపనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"విశాలాంధ్ర త్వరలో ఏర్పడుతుందని ఇదే చిట్టచివర బడ్జెట్ అవుతుందని ఆశిస్తున్నాను. అయితే ఈ బడ్జెట్ ప్రజలను ఎంతమాత్రం ఉత్సాహపరిచే బడ్జెట్ మాత్రం కాదు. ఏయేటికాయేడు పన్నులు పెరుగుతున్నాయి కాని, ప్రజల సౌకర్యాలు మాత్రం పెరగటంలేదు. లోటు భర్తీ చేయడం ఎల్లాగా అన్నదే తప్ప ప్రజలకు ఏవిధంగా సౌకర్యాలు ఎక్కువ చేయాలనే దృష్టి లేదు.

ద్వితీయ ప్రణాళిక తొలి సంవత్సరం ఖర్చు 19 కోట్ల 57 లక్షలుగా బడ్జెట్‌లో చూపారు. ఆంధ్రలో ద్వితీయ ప్రణాళిక వ్యయం 125 కోట్లని అంచనా వేసినప్పుడు తొలి సంవత్సర వ్యయం 24 కోట్లు అవుతుందన్నారు. ఇప్పుడు ప్రణాళిక వ్యయం 116 కోట్లకు తగ్గించినప్పుడు తొలి సంవత్సర వ్యయం కనీసం ఇరవై రెండు, ఇరవై మూడు కోట్లయినా ఉండాలి కదా! 19½ కోట్లకు తగ్గించడంలో కారణంఏమిటి? ఈ వరసచూస్తే ద్వితీయ ప్రణాళికకు కేటాయించిన రు. 116 కోట్లు వ్యయపరుస్తారా అని అనుమానంగా ఉంది.

బడ్జెట్‌లో 23 కోట్లు వ్యయం చేయడం వలన వచ్చేఫలితాలు ఏమిటి? ప్రజల నుంచి ఆదాయం ఏమైనా పెరుగుతోందా? ఉద్యోగాలు ఏమైనా పెరుగుతున్నాయా? సాంకేతిక ప్రవీణులు ఎక్కువగా లభ్యమవుతారా? ఇవేవీలేవు. ఈ వాస్తవ విషయాలను దాచడానికే మంత్రులు ప్రయత్నిస్తున్నారు.

పరిశ్రమలపై శీతకన్ను

మద్రాసు బడ్జెట్‌తో మన బడ్జెటును పోల్చిచూదాం. గతసంవత్సరం కంటె ఈసంవత్సరం మద్రాసులో పరిశ్రమలకు ఎక్కువ కేటాయించారు. ఆంధ్రలో నిరుడికంటె ఈ యేడు తగ్గించారు. ఈసంవత్సరం ఆంధ్రలో కేటాయించినది రు. 42 లక్షలుమాత్రం. అజైనా గృహపరిశ్రమలకు, చేతిపరిశ్రమలకు తప్పితే నేరే వాటికికాదు. మద్రాసు పత్రికలు హింసూ ముదలైనవి ఆంధ్ర బడ్జెట్‌లో పరిశ్రమల అభివృద్ధికి ఏమీ ప్రోత్సాహంలభించలేదని విమర్శచేసాయి. విద్యుచ్ఛక్తి ప్రణాళికలకుకూడా ఈ సంవత్సరం తక్కువ కేటాయించారు. అదేవిధంగా అభివృద్ధి ప్రణాళికలకు గతసంవత్సరం నాల్గుకోట్లు కేటాయిస్తే ఈసంవత్సరం మూడుకోట్లు మాత్రమే కేటాయించారు.

ద్వితీయ ప్రణాళికలో విద్యకు 7 కోట్లు కేటాయించారు. తొలి సంవత్సరానికి 46 లక్షలు మాత్రమే యిచ్చారు.

ఈ విధంగా ప్రజలకు సంబంధించిన అన్ని విషయాల్లోను వ్యయం తగ్గించి చేశారు.

మనకు డాలర్లు కొరతగా ఉన్నారని అంటున్నారు. ప్రస్తుతం ఎంతమంది దేశమూ దాడి చేయడానికి వీలు ఉన్నారు? తగినంత మందికి శిక్షణ యివ్వడానికి చేసిన ఏర్పాటు లేమిటి? ఈ విషయానికి సంబంధించిన వివరాలేమీ బడ్జెట్‌లో లేవు.

చేనేత పెన్సునిధికూడా తగ్గించారు. తక్కువ ఆదాయాలు జీతాలు ఉన్నవారి గృహనిర్మాణ పథకాలకు కూడా డబ్బు తగ్గించారు.

ఇక భూసంస్కరణల విషయం చెప్పనే అక్కరలేదు. దానిని వాయిదాలపై వాయిదాలు వేస్తున్నారు.

జనరాంజారీ గ్రామాల్లోని గ్రామోద్యోగులకు చాలా తక్కువ జీతాలున్నాయి. మిగిలినవారితో సమానంగా వారికి జీతాలు యివ్వడంకోసం బడ్జెట్‌లో ఏమీ కేటాయించలేదు."

తరువాత శ్రీ పి. ఎల్. అప్పారావుగారు మాట్లాడుతూ వంశధార ప్రాజెక్టు ప్రస్తావన ఏమీ లేకపోవడం విచారకరమన్నారు.

ఆదాయాలకు మార్గాలు

శ్రీ లుకలాపు లక్ష్మణదాసుగారు మాట్లాడుతూ కోరాపుట్టిజిల్లాను ఆంధ్రప్రాంతంలో చేర్చాలనే విషయం ముఖ్యమంత్రి ప్రసంగంలో లేదన్నారు. వెనుకబడిన జిల్లాలు, ముందున్న జిల్లాలుగా విభజించి వెనుకబడిన ప్రాంతాలవారికి ఎక్కువ కేటాయించామన్నారు.

ప్రజలపై అదనపు పన్నులు వేయకుండా ఆదాయాలు తెచ్చే మార్గాలున్నాయని శ్రీ లక్ష్మణదాసుగారు చెబుతూ ఇల్లా అన్నారు.

జిల్లాకొక బస్ రవాణా కంపెనీ నెలకొల్పి అందులో 49% వాటాలు యజమానులకు 51% ప్రభుత్వానికి ఉండే ఏర్పాటు చేయాలి.

మాంగనీస్ గనులను ప్రభుత్వమే నడపాలి.

అమ్మకం పన్ను ఈనాడు చాలా ఎగవేస్తున్నారు. దీనిని ఖచ్చితంగా వసూలు చేయాలి.

శ్రీ పుతుంబాక శ్రీరాములుగారు మాట్లాడుతూ తాను గూడా భూసంస్కరణలకు సుముఖుణ్ణేనని అయితే పరిశ్రమలదాపుల, ఆదాయాలను కూడా పరిమితం చేయాలన్నారు.

శ్రీ పి. శేషాద్రి: (కాం) కొన్ని పన్నులు ఏవీ లేనందుకు హర్షించుతున్నానని అన్నారు.

అంతేకాక ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు లేని కొత్తపన్నులు ఏవీ లేకపోవడమేటి? తప్పక ఉంటాయి అన్నారు.

శ్రీ శేషాద్రిగారు ప్రసంగించుతూ అడిగిన వారందరికీ లాటిపట్టాలు ఇస్తే చాలా అదాయం వస్తుందనిఅన్నారు. కల్లు వ్యాపారస్తులపై ఇంకా పన్నులు హెచ్చించాలన్నారు.

శ్రీ బి. జి. యం. నరసింగరావు (కాం - విశాఖ) మాట్లాడుతూ హెచ్చుగల్గిన వారిపై పన్నులు విధించాలన్నారు. ద్వితీయ ప్రణాళికలో కూడా నిరుద్యోగం పరిష్కారమవదన్నారు. భారీ పరిశ్రమలను స్థాపించవలసిన అవసరం చాలా ఉందనీ అన్నారు. ఎస్. జి. టి. లకు జీతాలు పెంచాలనీ, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను నిర్ణయించాలని అన్నారు. విశాఖపట్నం నిర్మాణ కేంద్రంలో సమ్మె వచ్చేపరిస్థితులు ఏర్పడ్డాయనీ, కార్మికుల కనీస కోర్కెలనంగీకరించి సమ్మె ప్రమాదం నివారించాలని అన్నారు.

ఆగ్నేయాసియా కూటమి సభలో కాశ్మీర్ సమస్య

చర్చనీయాంశం కాబోదని బిట్రిష్ విదేశాంగ మంత్రి లాయిడ్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 5

రేపు కరాచీలో ప్రారంభంకానున్న ఆగ్నేయాసియా కూటమిదేశాల మహాసభలో కాశ్మీర్ సమస్య చర్చనీయాంశంకాబోదని బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ వెల్లడించారు. కాశ్మీర్ సమస్యను భారత పాకిస్తాన్లు ప్రత్యక్షంగా పరిష్కరించుకోగలవనే ఇప్పటికీ బ్రిటన్ ఆశిస్తోందని కూడా ఆయన అన్నారు.

ఆగ్నేయాసియా కూటమి సమావేశంలో కాశ్మీర్‌సమస్యను తాము ప్రస్తావించగలమనీ ఈ విషయంలో తమకు బ్రిటన్ అమెరికాల మద్దతు పూర్తిగా లభించగలదని పదేపదే పాకిస్తాన్ నుంచి వస్తున్న వార్తలను పత్రికా విలేఖరులు లాయిడ్ దృష్టికి తేగా ఆయన సైవిధంగా సమాధానం ఇచ్చారు.

ఆగ్నేయాసియా, బాగ్దాద్ కూటమి సంధులప్రకారం పాకిస్తానుకు ఆయుధాలివ్వడంవల్ల కల్గిన ఫలితాలను గురించి ప్రశ్నించగా ఆయన ఇలా జవాబిచ్చారు:

భారతదేశంకాని పాకిస్తాన్ కాని ఒకరిపై మరొకరు దాడి చేయాలని ఆలోచిస్తున్నట్లు నేను భావించజాలను.

ప్రశ్న: కూటమి ప్రభుత్వాలకు ఇచ్చే ఆయుధాలను అందులో ఏ ఒక్కరూకూడా దుర్వినియోగ పరచరనే హామీ ఏముంది?

జవాబు: ప్రాంతీయ కూటమి నిర్మించుకోవడం అనేది స్థితిత్వాన్ని భద్రతనూ సాధించుదంకోసమే. ఈ పద్ధతిని బిక్యరాజ్యసమితి ప్రణాళిక అంగీకరించింది. అందుకని ఏ సభ్య దేశమూ దాడి చేయడానికి వీలు లేకుండా ఆ ప్రణాళిక రక్షగా వుంటుంది.

ప్రశ్న: భారతదేశం సైనికకూటాలను వ్యతిరేకిస్తోంది కనుక, బాగ్దాదు కూటమినుంచి బ్రిటన్ వైదొలగుతుందా?

జవాబు: అలాంటిఅభిప్రాయాన్ని నా దగ్గర తెలియపరచలేదు.

నెహ్రూ నేనూమాట్లాడుకొన్నప్పుడు ఒకరి అభిప్రాయాలను మరొకరు నిర్మొహమాటంగా తెలుసుకొన్నాం. కాని బ్రిటన్ బాగ్దాదు కూటమి నుంచి వైదొలగాలనే ప్రసక్తి ఎక్కడా రాలేదు.

ప్రశ్న: ప్రధాని నెహ్రూతో మాట్లాడినమీదట భారతి బ్రిటన్ సంబంధాలు చక్కబడ్డాయా?

జవాబు: ఒకటి రెండు విషయాల మీద నిర్మొహమాటంగా మాట్లాడుకొన్నమాట నిజమేకాని మొత్తంమీద భారత బ్రిటిష్ సంబంధాలు చాలా బాగున్నాయి. ఉభయదేశాల దృక్పథాల విషయంలోనూ పరస్పర అవగాహన చాలా వుంది. మాలో అభిప్రాయభేదాల పాలుకన్న ఏకాభిప్రాయం చాలా హెచ్చు.

ప్రపంచ శాంతి విషయంలో ప్రపంచ ప్రజల జీవనస్థాయి పెంపొందడం విషయంలో ఉభయదేశాల ఆశయాలూ ఒకటే. అందుకని ఈ రంగాలలో ఉభయులూ కలిసి పనిచేయడానికి ఎన్నో అవకాశాలున్నాయి. ఇప్పటి మా చర్చలు ఎంతో లాభకారి అయ్యాయి. త్వరలోనే మరొకసారి ఇక్కడకు రావాలనుకొంటున్నాను.

ప్రశ్న: కామన్వెల్త్ సభ్యదేశాలలో ఒకటి సైనికకూటాలలో చేరడం వల్ల కామన్వెల్త్ దేశాలమధ్య చీలికలు పెరగవా?

జవాబు: కామన్వెల్త్ దేశాలకు స్వేచ్ఛగా అలోచించుకొనే హక్కు వుంది. అంటే కొన్ని కొన్ని విషయాలలో అభిప్రాయభేదాలు తప్పవన్నమాట. అభిప్రాయభేదం వచ్చినప్పుడు జిల్లా కామన్వెల్త్‌లో చీలిక వస్తుందని అర్థంచేసుకోనరాదు.

పెద్ద చీలిక లేకుండానే విభిన్నాభిప్రాయాలను ఏర్పరచుకొనడం అనేది స్వాతంత్ర్యానికి సారాంశం. ఒక ప్రత్యేక పరిస్థితిని ఎదుర్కొనడానికి ఈ కూటాల నిర్మాణం అనేది మంచి తెలివైన పని కాదనీ సరియైన పని కాదనీ భారతదేశ అభిప్రాయంగా నాకు గోచరించింది. ఈ విషయంలో మేం భేదిస్తున్నాం.

ప్రశ్న: ఈ విషయంలో శ్రీ నెహ్రూతో అభిప్రాయాన్ని మార్చడంలో మీరు కృతకృత్యులయ్యారా?

జవాబు: ఈ ప్రశ్నకు జవాబు ఇవ్వవలసినది శ్రీ నెహ్రూయేనని నే ననుకొంటున్నాను.

బీహారులో శాసన ఉల్లంఘనోద్యమం

పాట్నా, మార్చి 4

బీహారు-బెంగాలు విలీనీకరణ ప్రతిపాదనలకు నిరసనగా శాసనోల్లంఘనోద్యమం ప్రారంభించవలసిందని బీహార్ ప్రజలకు బీహారు ఫార్వర్డ్‌బ్లాక్ (మార్క్సిస్టు) కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. ఎన్. పాండేయ విజ్ఞప్తి చేశారు.

బీహారు శాసనసభ మరుసటి ఏప్రిల్ 6 వ తేదీనుంచి ఈ ఉద్యమాన్ని ప్రారంభించాలని ఆయన ప్రజలను కోరారు.

కమ్యూనిస్టులతో సాత్తుకు సోషలిస్ట్ ఇంటర్నేషనల్ విముఖత: జూరిచ్ మహాసభ తీర్మానాలు

జూరిచ్, మార్చి 5

కమ్యూనిస్టులతో ఏవిధమైన ఐక్యసంఘటనగాని, ప్రజా సంఘటనగాని పనికిరాదని మూడురోజులుగా ఇక్కడ సమావేశం అవుతున్న అంతర్జాతీయ సోషలిస్టు మహాసభ తీర్మానించింది.

సోవియట్ కమ్యూనిస్టు మహాసభలో కమ్యూనిస్టు ఎన్నుగడలలో మార్పులు కనిపించినా నియంతృత్వ పార్టీలతో ఏవిధమైన సహకారం పెట్టుకోడానికైనా అవకాశం కనబడడంలేదని జనరల్ కౌన్సిల్ తీర్మానించింది.

అటువంటి సహకారం పెట్టుకోవాలంటే ముందు కమ్యూనిస్టుపార్టీలు అధికారంలో వున్న దేశాలలో స్వతంత్ర కార్మిక సంఘాలను ఏర్పడే హక్కును అధికారం యివ్వాలని వారు కోరారు. ఆ దేశాలలో స్వతంత్ర కార్మిక సంఘాలను కమ్యూనిస్టుప్రభుత్వాలురద్దుపరచాయని ఆరోపించారు.

మధ్యప్రాచ్యంలో అరబ్బుదేశాలకు సోవియట్ యూనియన్ ఆయుధాలను అందించడంవలనే ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులేర్పడ్డాయని ఆరోపిస్తూ సోషలిస్టుపార్టీలన్నీ ఇజ్రాయిల్‌కు తోడ్పడాలని మరొతీర్మానం చేశారు.

అరబ్బు రాజ్యాలకు ఆయుధాలు పంపి, ఇజ్రాయల్‌తో అవిశ్వాసంగా వుండడానికి నిరాకరించేటందుకు సోవియట్ యూనియన్ ప్రోత్సహించిందనీ, దానివలన ప్రపంచ శాంతి, ఇజ్రాయిల్ ఉనికి ప్రమాదంలో పడ్డాయనీ తీర్మానంలో వ్రాశారు.

అరబ్బు రాజ్యాలను మంచిమాట చేసుకోడానికై పశ్చిమ రాజ్యాలు వానికి ఆయుధాల నివ్వడానికి సిద్ధపడుతున్నాయనీ, దానితో యుద్ధప్రమాదం ఎక్కువయిందనీ తీర్మానంలో వ్రాశారు.

అందుచేత తమ దేశ ప్రభుత్వాలు ఇజ్రాయల్‌కు ఆత్మరక్షణ చేసుకొనేటందుకై ఆయుధాలు పంపేటట్లు ఆందోళన చెయ్యాలనీ, కలహిస్తున్న దేశాలు శాంతిచర్చలు సాగించేటట్లు చేయాలనీ, గురాక్రమణకు గురియైన ఏ దేశానికైనా సరేసాయపడేటందుకు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు సంసిద్ధంగా వుండేటట్లు కోరాలనీ అంతర్జాతీయ సోషలిస్టు మహాసభ కోరింది.

సోషలిస్టు ఇంటర్నేషనల్‌కు బాల్కన్ బ్రాంచ్ అనే అమెరికనును కార్యకర్తగా ఎన్నుకొన్నారు.

చర్చలలో ఫ్రెంచి సోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి టీకామిన్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టు నియంతృత్వం పాంపు కాభివృద్ధి నేమున్నా పాలించిందో లేదో విచారించే వుద్దేశంతో నిపుణులను కొందరిని తీసుకుని తమ పార్టీ కార్యదర్శి పైమోలే సోవియట్ ఆహ్వానాన్ని అంగీకరించి మాస్కో వెళ్ళవలసిందని చెప్పారు.

స్విట్జర్లాండు సోషలిస్టు నాయకుడు వాల్టర్ బ్రింగాల్ మాట్లాడుతూ సోవియట్ కూటమితో సాంస్కృతిక, క్రీడా, ఆర్థిక సంబంధాలను పెంచుకోవాలన్నారు.

సోవియట్ విధానంలో మార్పు కనబడుతుందని గనక వారు చేసే ప్రతిపాదనలను కేవలం తోసెయ్యడం గాక సానుకూలమయ్యే పద్ధతిగా సమాధానాల నివ్వాలని బ్రిటిష్ పార్లమెంటులోని సోషలిస్టు సభ్యులాలు బార్బరా కాసిల్ అన్నారు.

జర్మనీని తటస్థంగా వుండేట్లు చేయాలనే సోవియట్ ప్రతిపాదన అంగీకారం కాదనీ ఐక్యతా, ఆయుధ విసర్జనా, సమష్టి రక్షణా అనేవి మూడూ మాడు సమస్యలు గాకవానిని ఒకేఒక సమస్యనుగా పరిగణించాలనీ బర్మన్ సోషలిస్టు నాయకుడు హెల్ ఇకిక్ ఓలెన్ హార్ అన్నారు.

'భూస్వాములకు హుషారిచ్చే ప్రసంగం'

శ్రీ గోపాలరెడ్డి వ్యవసాయ గోష్ఠిపై వాయిదాతీర్మానం

కర్నూలు, మార్చి 5

నిన్న జరిగిన వ్యవసాయగోష్ఠి సందర్భంలో ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన కనీస భూపరిమితి చాల తక్కువగడం భూస్వాములకు మర్యాదు ఇవ్వడమే కాగలదనీ, ఇప్పటికే కౌలుదార్లను వెళ్ళగొడుతున్నవారు మరింత విజృంభించగలరనీ, అందుచేత ఈఅత్యవసర పరిస్థితిని చర్చించడానికి సభను వాయిదావేయాలని శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య నేడు శాసనసభలో ప్రతిపాదించారు.

ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రవేశపెట్టిన ఈ వాయిదా తీర్మానాన్ని తోసివేయాలని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చెబుతూ భూమి పరిమితి సమస్యపై చర్చలో ఈ విషయం ప్రస్తావించవచ్చునన్నారు. స్పీకరు తీర్మానాన్ని త్రోసివేశారు.

19 స్టేషన్లలో 15213 మంది రైల్వేగుమాస్తాలచే జీతాల నిరాకరణ

విశాఖపట్నం, మార్చి 5

ఈ ఏడాది మార్చి నెలలో అయిదు రోజులపాటు రైల్వే గుమాస్తాలు జీతాల సత్యాగ్రహం చేయాలని రైల్వే గుమాస్తాల సంఘంవారు చేసిన నిర్ణయం మేరకు మొన్నటివరకూ 19 స్టేషన్లలో 15213 మంది గుమాస్తాలు సత్యాగ్రహంలో పాల్గొన్నట్లు ఇక్కడికి సమాచారం చేరింది.

జనవరి నెలలో రైల్వే గుమాస్తాల సంఘం 6 వ వార్షికసమావేశం ఇక్కడ జరిగిన సంగతి ఈ జీతాల సత్యాగ్రహ విజ్ఞప్తిని ఆ సమావేశంలోనే చేసిన సంగతి పాఠకులకు విదితమే.

ఇక్కడ గుమాస్తాల సంఘం కేంద్ర కార్యాలయానికి వచ్చిన సమాచారాన్నిబట్టి ఇంకా వివరాలిలా తెలియవస్తున్నాయి. మార్చి 3 వ తేదీ వరకూ సత్యాగ్రహంలో పాల్గొన్న 19 స్టేషన్లలోనూ పనిచేసే మొత్తం గుమాస్తాల సంఖ్య 15838 మంది. అందులో సత్యాగ్రహంలో పాల్గొన్నవారు 15213 మంది. కేంద్ర నేతల నిర్ణయానికి సమితివారు సూచించిన జీతాల స్కేళ్ళనే తమకు కూడా అమలు జరపాలనీ, రైల్వే గుమాస్తాల సంఘాన్ని గుర్తించాలనీ గుమాస్తాలు కోరుతున్నారు.

"ఆకలిగొన్న రైల్వే గుమాస్తాల జీతాల సత్యాగ్రహం చేస్తున్నాను" అని రాసివున్న బ్యాడ్జీలను వీరంతా ధరించారు.

ఈ నెల ముండవతేదీవరకు సత్యాగ్రహంలో పాల్గొన్న 19 స్టేషన్లపేర్లు ఇవి:

గూంటూరు, అనకాపల్లి, అలహాబాద్, మాహే, ఫిరోజ్‌పూర్, జైపూర్, అజ్మీర్, జబల్‌పూర్, మీనాపూర్, ముజఫ్ఫర్‌పూర్, ఫర్ఖాపూర్, మొరాదాబాద్, ఉజైపూర్, ఖుర్దారోడ్, నాల్టేరు, అలూగోడ్, బిలాస్‌పూర్, లండికుటీ.

అల్జీరియాలో విప్లవకారుల విజృంభణ

అల్జీర్స్, మార్చి, 4

టెలెస్సానకు ఆగ్నేయంగా రోడ్డు మీద అల్జీరియన్ విప్లవకారులు మాటువేసి ఒక ట్రెంచి మిలిటరీ లారీని ధ్వంసంచేశారు. దానిలో వున్న 28 గురు సైనికులు చచ్చిపోయారు.

సైన్యావాహనాలుగా వినియోగిస్తున్న మూడు పౌరశాలలనుగూడా విప్లవకారులు ధ్వంసంచేశారు.

స్టాంగ్ అనేచోట ట్రెంచి సైనిక కేంద్రంమీద విప్లవకారులు నిన్నరాత్రి తుపాకులు కాల్చారు. సైన్యాలను వదలిపొమ్మని సైనికుల్ని కోరుతూ కరపత్రాలు చల్లారు. "ప్రజల్ని పీడించుకు తింటున్న వలస బూర్జువా వర్గం ప్రయోజనాల్నిరక్షించేటందుకై మీరు ఉత్తరాఫ్రికాలో యుద్ధం చేస్తున్నారు"ని ఆ కరపత్రాలలో వారని కొచ్చుకొంటారు. దీనిమీద ట్యునిషియా, మొరాకో, అల్జీరియాల జెండాలు కలిపి ముద్రించబడ్డాయి.

పాకిస్తాన్ తాత్కాలికాధ్యక్షుని ఎన్నిక

కరాచీ, మార్చి 5

పాకిస్తాన్ కొత్త రాజ్యాంగప్రకారం తాత్కాలికాధ్యక్షస్థానానికి ప్రస్తుత గవర్నర్ జనరల్ ఇస్కందర్ మీర్జాను పాకిస్తాన్ రాజ్యాంగ సభ నేడుమయం ఏకగ్రీవంగా ఎన్నుకొంది.

వియత్నాం విభజనకై అమెరికా కుటిల యుక్తి

హానోయ్‌లో 50 వేలమంది ప్రదర్శన

హాంకాంగ్, మార్చి 4

దక్షిణ వియత్నాం ప్రభుత్వం జెనీవా ఒడంబడికలను మన్నించి ఈ ఏడాది జూలైలో దేశం అంతటా జనరల్ ఎన్నికలను జరిపించడానికై ఉత్తర వియత్నాంతో సంప్రదింపులు జరపడంమాని, దక్షిణ వియత్నాంలో వేరే రాజ్యాంగసభకు ఎన్నికలు సాగించడాన్ని నిరసిస్తూ హానోయ్ నగరంలో 50 వేలమంది ప్రజలు ప్రదర్శనలు జరిపారు.

ఈ ఎన్నికలు అమెరికా ప్రోద్బలంతో జరుపుతున్నారని ప్రదర్శకులు నిరసించారు. వియత్నాంను శాశ్వతంగా విభజించివుంచేటందుకై అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన ఈ దుర్చర్యను ఖండించారు.

భాషలవారీగానే రాష్ట్రాల పునర్విభజన

సోషలిస్టుపార్టీ జాతీయ కమిటీ తీర్మానం

లక్నో, మార్చి 4

రాష్ట్రాల పునర్విభజన సామాన్యంగా భాషా ప్రాతిపదికపైనే జరగాలని అఖిలభారత సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గంవారు తీర్మానించారు.

కొత్త రాష్ట్రాలలో చేర్చవలసిన ప్రాంతాలను గురించి సోషలిస్టు సభ్యులెవరూ పరస్పర విరుద్ధ ప్రతిపాదనలు చేయరాదని ఆ తీర్మానంలో కోరారు.

ప్రజాతంత్ర లక్షణాలూ బాధ్యతలూ లేని విధానాలను అనుసరించడం ద్వారా ప్రభుత్వమూ కాంగ్రెసు పార్టీకూడా రాష్ట్రాల పునర్విభజన సమస్యనంతనీ కలుషితం చేశాయనీ అదీకాక వెంటవెంటనే ఒక నిర్ణయం నుంచి మరొక నిర్ణయానికి పయనం చెట్టడంద్వారా అసలుసమస్యనే సందర్భశూన్యవాయని వారు తీర్మానంలో విమర్శించారు.

నియంతృత్వం

దేశంలో ఒకమూల నియంతృత్వమూ మరొకమూల ప్రజల్లో దారిద్ర్యమూ పెరిగిపోతున్నాయనీ ప్రజలలో చాలామందిని ఆ నాటికానాడు ప్రభుత్వ సేవకులుగా మార్చివేస్తున్నదనీ మరో తీర్మానం చేశారు. ఈ ప్రభుత్వ సేవకులకు ప్రాథమిక హక్కులనే నిరాకరిస్తున్నదని విమర్శించారు.

సైనికులకూ సాయుధ పోలీసులకు తప్ప మిగతా ప్రభుత్వ సేవకులకు వాక్స్వాతంత్ర్యాది ప్రాథమిక హక్కులివ్వాలని కోరారు.

ప్రభుత్వం రాజకీయవేత్తలపట్లా, ఉన్నతాధికారులపట్లా ప్రత్యేకత చూపుతూ వారి దృష్టిని ప్రజాబాహుళ్యంనుంచి మళ్లించడం అనేది నియంతృత్వపు లక్షణం తప్ప వేరుకాదు అని వారు పేర్కొన్నారు.

సంచనాత్మక ప్రణాళికకు మున్నుగు వాటి పేరుతో పెద్దపెద్ద మొత్తాలు ప్రభుత్వ అభిమాన పాత్రమైన ప్రయివేటు కంపెనీలకు చేరుతున్నాయని విమర్శిస్తూ మరొకతీర్మానం చేశారు.

రేవా, మార్చి 4

వింధ్యప్రదేశ్ ప్రజా సోషలిస్టు నాయకులు నలుగుర్ని నేటి రాత్రి ఇక్కడ పోలీసులు అరెస్టు చేశారు. అఖిల భారతీయ ప్రజా సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ త్రిలోక్ సింగ్‌ను ఊరవతలకు అరెస్టు చేశారు. ఆయనను రేవానుంచి వెళ్ళిపొమ్మంటే పోలీసుల్ని అరోపణకైఅరెస్టుచేశారు.

1956 మార్చి 6 మంగళవారం
మన్మథనామ సంవత్సర
మాఘ బహుళ
నవమి. ఉ। 9-30
మూల 3-24 వరకు

విశాలాంధ్ర

మంగళవారం 6-3-56

కమతాల పరిమితి: ఆంధ్ర ముఖ్యమంత్రి

ఈ నెల నాల్గవ తేదీన కర్నూలులో రాష్ట్ర వ్యవసాయదారుల గోష్ఠి జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యాన జరుపబడిన ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలలనుండి ప్రతినిధులు రాలేదు; కేవలం కర్నూలుకు సమీపప్రాంతాల నుండి మాత్రమే ఎక్కువమంది హాజరయ్యారనీ, వచ్చినవారిలో రైతులకంటే భూస్వాములే హెచ్చుగా వున్నారనీ తెలుస్తూంది.

ఈ గోష్ఠిని కేంద్రప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ప్రారంభించారు. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఐతే వీరిలో ఎవరూ, ప్లానింగ్ కమిషన్ సూచించిన వ్యవసాయ సంస్కరణలను అమలుజరిపే ప్రయత్నాలు ఈ రాష్ట్రంలో ఇంతవరకు ఎందుకు జరుగలేదో తెలుపలేదు. ఇక ముందేమి చేయబోతున్నారోకూడ చెప్పలేదు. కాని ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు భూస్వామ్య వర్గం యెడల తమకున్న అభిమానాన్ని నిరూపించుకోవడమే గాక భూకమతాల సీలింగ్ విషయమై ప్లానింగ్ కమిషన్ చేసిన సూచనలను దుయ్యపట్టడానికి పూనుకున్నారు.

"రెండు మూడు వందల ఎకరాల భూవసతివున్న రైతులు యితరులను పీల్చి పిప్పిచేస్తున్నారనే వాతావరణం ఏర్పడింది. జన సామాన్యంలో ఈ వాతావరణం వుండటంవలన రెండు మూడు వందల ఎకరాలున్న రైతులు బయటకు రావడానికి సిగ్గుపడుతున్నారు."

అని ఆంధ్ర ముఖ్యమంత్రి వాపోయారు. 'అందరివలెనే మీరు కూడ దేశసంపదను సృష్టిస్తున్నారు. సంశయించాల్సిన పనిలేదు' అని కూడ శ్రీవారు తమ వర్గమిత్రులకు ధీమా యిచ్చారు.

వాస్తవానికి ఈ మాటలు చెప్పేటప్పుడు గోపాలరెడ్డిగారి దృష్టిలో చెమటోడ్చి భూమిని దున్ని, కష్టించి పంటలు పండించే రైతాంగం లేదు. ఏమంటే రెండు మూడు వందల ఎకరాల భూవసతివున్న వారు చెమటోడ్చి పని చేయరు: పాలేళ్ళద్వారా సాగుచేయించడమో లేక కౌలుదార్లనుండి మత్తాలు వసూలు చేయడమో జరుగుతోంది. అందుచేత అలాంటివారు భూస్వాములే గాని రైతులనిపించుకోరు.

భూకమతాలకు గరిష్ట పరిమితిని నిర్ణయించాలని ప్రణాళికా సంఘం చేసిన సిఫారసు లను విమర్శించుతూ శ్రీ గోపాలరెడ్డిగారిలా అన్నారు:

"నేను ముఖ్యమంత్రిగా కాక వ్యక్తిగతంగా, ప్రణాళికాసంఘం సిఫారసు చేసిన గరిష్ట పరిమితి చాల తక్కువ అని అభిప్రాయపడుతున్నా. ఇంత తక్కువ పరిమితి వలన వ్యవసాయం దెబ్బతింటుందని భయపడుతున్నాను."

ఇంతేగాదు. ఉన్నతోద్యోగుల ఆదాయాలను, పరిశ్రమాధిపతుల ఆదాయాలను పరిమితం చేయనపుడు, వ్యవసాయదారుల ఆదాయాన్ని ఎందుకు పరిమితం చేయాలి? అని ముఖ్యమంత్రి ప్రశ్నించుతున్నారు.

కాని విచిత్రమేమంటే కేంద్ర ప్రణాళికాసంఘ ప్రతిపాదనలను ఈ విధంగా దుయ్యబడుతూ, భూస్వామ్యవిధానాన్ని గోపాలరెడ్డిగారు సమర్థించుతూంటే, అచటవున్న కేంద్ర ఉపమంత్రి శ్రీ కృష్ణప్పగారు 'నిమ్మకు నీరెత్తినట్లు' వూరుకున్నారేగాని కేంద్రప్రభుత్వ దృష్టియేమిటో వివరించలేదు. అందుచేత వారు తమ బాధ్యత నెరవేర్చలేదనే ఎంచవలసివస్తుంది.

ఇంక ప్రణాళికాసంఘం ఈ విషయమై ఏమి చెబుతుందో చూదాం. ఫిబ్రవరి 10 తేదీన ప్రకటించిన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా 'సామాజిక ఆర్థిక మార్పులను సాధించడంలో వ్యవసాయ సంస్కరణల కార్యక్రమం అత్యంత కీలక పాత్ర వహించుతుందని' స్పష్టంగా చెప్పింది. భూసంస్కరణల కమిటీ చేసిన సిఫార్సులను అంగీకరించుతూ కొన్ని సూచనలు చేసింది.

1. ఏడాదికి సగటున రు. 1600 మొత్తం ఆదాయం గాని లేక రు. 1200 నికరాదాయం గాని వచ్చేభూమిని 'కుటుంబక్షేత్రమని' ప్రణాళిక ముసాయిదా గుర్తించింది. ఒక కుటుంబం తాము కష్టించి పని చేయటంద్వారా ఒక నాగలితో అంతసాగు చేయగలుగుతుందని అంచనావేసి, అంతకు మూడురెట్లు భూమిని గరిష్ట పరిమితిగా నిర్ణయించింది. మూడు కుటుంబక్షేత్రాల భూమి, అనగా రు. 3600/- నికరాదాయం వచ్చే కమతానికి మించినపొలం, ఐదుగురు సభ్యులున్న ఏ భూస్వామి కుటుంబానికి వుండరాదని సూచించింది.

2. కౌలుదార్లు చెల్లించే మత్తాదీట్లు పండిన పంటలో ఐదోవంతుకు మించివుండరాదని ప్రణాళికాసంఘం స్పష్టపరచింది. స్వంతసాగు చేసుకోగల మూడేళ్ళుగా అనేకమంది కౌలుదార్లను భూస్వాములు తొలగించి వేస్తున్నారనీ, ఈ అక్రమాన్ని అరికట్టాలనికూడ సూచించింది.

అంతేకాదు. గతంలో స్వేచ్ఛాపూర్వకంగా తమంతట తాము కౌలుదార్లు సాగుపొలాలను వదలివేసినట్లుగా కొన్ని రాష్ట్రాలలో చెప్పబడుతూందనీ, వాటిని విశ్వసించడానికి వీల్లేదనీ అభిప్రాయపడింది. వీటిని పునరాలోచించి వారు సాగుచేసే పొలాలను కౌలుదార్లకు తిరిగి యివ్వాలని స్పష్టపరిచింది.

భూసంస్కరణల విషయమై ప్రణాళికా సంఘం చేసిన ఈ సూచనలు భారతదేశ పరిశ్రమాభివృద్ధిని, జాతీయ పునర్నిర్మాణాన్ని కాంక్షించేవారందరి సర్వంగానే కన్పించుతాయి. ఏమంటే నూటికి 70 మంది వ్యవసాయంపై జీవించే మన దేశంలో, వ్యవసాయ సంస్కరణలు అమలు జరిపినపుడే జన సామాన్యంయొక్క కొనుగోలు శక్తి పెరుగుతుందనీ, పరిశ్రమాభివృద్ధికిఅవకాశమేర్పడుతుందనీ దేశక్షేమాభిలాషులందరూ గుర్తించుతున్నారు. వ్యవసాయ సంస్కరణల కమిటీ కూడ ప్లానింగ్ కమిషన్‌కు అందజేసిన రిపోర్టులో అదే విషయాన్ని స్పష్టపరచిందని తెలుస్తూంది.

ఇతర వర్గాల ఆదాయాలకు పరిమితి ఏర్పరచనిదే, వ్యవసాయ ఆదాయాలకు సీలింగు (పరిమితి) ఎందుకు ఏర్పరచాలి? ఇది భూస్వాములకు అన్యాయం చేయడంకాదా? అనే ప్రశ్నలకుకూడ వ్యవసాయ సంస్కరణల కమిటీ ఇలా సమాధానమిచ్చినట్లు తెలుస్తూంది.

"భూకమతాలకు సీలింగు నిర్ణయించడం, ఇతర ఆదాయాల పరిమితినికూడ నిర్ణయించేవరకు ఆపజేయాలనే వాదనను మేము అంగీకరించజాలము. భూమిపై గుత్తాధికారం, విస్తారమైన ప్రాంతాలపై కొలదిమంది భూస్వాములు యాజమాన్యం ఆర్థికాభివృద్ధికే ఆటంకంగా నిలచివుంది."

అందుచేత మొదటి నెట్టుగా కమతాలకు సీలింగు నిర్ణయించి, అదనపు భూమిని సాగుకు లాయక్కైన బంజర్లను బీదలైన వ్యవసాయదార్లకు పంచాలసివుంటుంది. సామాజిక న్యాయం కలగాలంటే వ్యవసాయ రంగంలోని మార్పులకు అనుగుణ్యంగా ఇతర ఆదాయాలకు క్రమంగా పరిమితులేర్పరచడం అవుసరమని కూడా భూసంస్కరణల కమిటీ స్పష్టపరచినట్లు తెలుస్తూంది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా అమృతసర్ కాంగ్రెసులో ఆమోదించబడింది. కేంద్ర ప్రభుత్వ ఆమోదంతోనే ప్రకటించబడింది. కాని ఆంధ్ర ముఖ్యమంత్రిగారికి మాత్రం రుచించడంలేదు. దీనికి కారణం ఏమిటి?

శ్రీ గోపాలరెడ్డిగారు పెద్ద భూస్వాములు; వారి బంధువులు, మిత్రులు పెద్ద భూస్వాములు. అందుచేత వ్యవసాయ సంస్కరణలు అమలు జరపడం ముఖ్యంగా కమతాలసీలింగును, ఐదోవంతు కౌలు రేటును అమలు జరపడం సుతరాం వారికి యిష్టంలేదు. అందుచేతనే వారిలా బయటపడ్డారు.

అంతేకాదు. వ్యవసాయ సంస్కరణల కమిటీ పై విషయాలను గురించి చర్చించడానికి కర్నూలు వచ్చినపుడు ఆంధ్ర మంత్రివర్గం ఏమాత్రం సహకరించలేదని కూడ తెలుస్తూంది. కౌలుదార్ల హక్కుల రక్షణ విషయంలో శాసనం చేయడానికి ఆంధ్ర మంత్రివర్గం యింత వరకు ప్రయత్నమైనా చేయలేదు. అందుచేత కౌలుదార్ల హక్కుల విషయంలో ఆంధ్రరాష్ట్రం ఎంతో వెనుకబడిపోయింది.

భూస్వాముల యెడ ముఖ్యమంత్రి పక్షపాతధోరణి కర్నూలు ఉపన్యాసంతో స్పష్టపడిపోయింది. అలాగే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర రాష్ట్ర పరిశ్రమాభివృద్ధికి ఎలాంటి ప్రయత్నం జరుగుటలేదు. ఈ విషయాలన్నిటినీ ఆంధ్రదేశాభివృద్ధిని కోరేవారంతా జాగ్రత్తగా పరిశీలించాలి. ప్రణాళికా సంఘం సూచించిన వ్యవసాయ సంస్కరణలను అమలుజరిపేందుకు జరిగే కృషికి రాజకీయ విఘ్నాలు అడ్డురాకూడదు. ప్రజాక్షేమం కోరే కాంగ్రెసు వాదులు, సోషలిస్టులు, కమ్యూనిస్టులు, అభ్యుదయ కాముకులందరూ ఈ సమస్యపై కలసి పని చేయవచ్చు. గోపాలరెడ్డి మంత్రివర్గం పెడుతున్న అవరోధాలను తొలగించేందుకు అందరూ పూనుకోవాలి. జాతీయ పునర్నిర్మాణం కోరేవారందరి తక్షణ కర్తవ్యమిదే!

వ్యాఖ్యలు-విమర్శలు

భారత వాణిజ్యమండలి వార్షికోత్సవ సభలో ప్రధాని నెహ్రూ ఒక ముఖ్యమైన ప్రసంగం చేశారు.

నేటి సమాజం ఉద్దేశపూర్వకంగా నో, లేక ఉద్దేశరహితంగానో సోషలిజంవైపు పురోగమిస్తున్నదని, నేటి సమస్యలకు సోషలిజం మినహా మరొక పరిష్కారమార్గం లేదని నెహ్రూ అన్నారు. పెట్టుబడిదారులు తమ పాత దృక్పథాన్ని విడనాడి, ఆర్థిక వ్యత్యాసాల తొలగింపుకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను బలపరచాలని ఉద్బోధించారు. అభిప్రాయ ప్రకటనకు సంబంధించినంతవరకూ, ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన భావాలతో అభ్యుదయ కాముకులైన ప్రజలకు, పార్టీలకు ఎట్టి అభ్యంతరమూ ఉండనక్కరలేదు.

కాని కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికారంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వాలు పైభావాలను ఎంతవరకు ఆచరణలో పెడుతున్నాయనేదే నేటి సమస్య. పెట్టుబడిదారులకు, ప్రజలకు హితబోధ చేస్తున్న ప్రధాని నెహ్రూ తన పార్టీ ముఖ్యులలోను, రాష్ట్ర కేంద్ర మంత్రులలోను ఎంతవరకు 'నూతన దృక్పథాన్ని' కలిగించగలిగారని ప్రశ్నించవలసిఉంటుంది.

గత ఎనిమిదేండ్లుగా భారత గుత్తపెట్టుబడిదారులు విపరీతంగా లాభాలు గుంజుతున్నారు. అఖిల భారత కాంగ్రెసు కమిటీవారు ప్రచురించిన లెక్కలప్రకారమే, తేయాకు పంచదార, కాగితం పరిశ్రమలలో దేశీయ గుత్తపెట్టుబడిదారులు, 1947 కంటే, 1953 లో 2 రెట్లు, 2½ రెట్లు, 3 రెట్లు లాభాలు సంపాదించినట్లు స్పష్టమౌతున్నది. నేటికి ఈ లాభాలు మరింతగా హెచ్చి ఉంటాయి.

పెట్టుబడిదారుల లాభాలు ఇంతగా పెరిగినా కార్మికుల నేతలాలలో చెప్పుకోతగ్గ పెరుగుదల లేదు. పైపెచ్చు కార్మికులలో నిరుద్యోగాన్ని వృద్ధిచేసేవిధంగా పెట్టుబడిదారులు రేషనులైజేషను పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. 'ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. పేదలు మరింతగా నిరుపేదలవుతున్నారు' అని ప్రధాని నెహ్రూ అంటున్నారు. అవును, మనదేశంలో మనకళ్ళయెదుటనే ఆర్థిక వ్యత్యాసాలు ఒకవైపున పెరుగుతూండగా, ప్రభుత్వాధినేతగా ఉన్న ప్రధాని నెహ్రూ ఆ పరిణామాన్ని అరికట్టటానికి ఏ చర్యలు తీసుకున్నారు? అని ప్రశ్నిస్తున్నాము. అధికారంలో ఉన్నవారు పైతం కేవలం హితబోధలతోనే తృప్తిపడవలసిన అవసరం ఏముంది?

♦ ♦ ♦

ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో మరొకవిషయంకూడా ప్రస్తావించారు. అర్థికాభివృద్ధిలో కొన్ని రాష్ట్రాలు ముందుకు పోతుండగా మరికొన్ని వెనకపడుతున్నాయి' అని నెహ్రూ అంగీకరించారు.

ఆంధ్రరాష్ట్రం విషయమేచూడ్డాం. ఆంధ్రలో విస్తారంగాపండే పొగాకు పత్తి - తదితర ముడిపదార్థాలను విని యోగంలోకి తెచ్చే సిగరెట్టు ఫ్యాక్టరీలు గాని, బట్టలు మిల్లులుగాని ఆంధ్రలో లేవు. ఆంధ్రలో చేనేత కార్మికులకు కావలసిన నూలుపైతం ఎక్కువభాగం ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవలసి వస్తున్నది. ప్రత్యేకరాష్ట్రం ఏర్పడి మూడేండ్లయినా, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవటంలేదు. కేంద్రం పైతం తనకు పట్టినట్లు ఊరుకుంటున్న దేతప్ప ఎట్టిసహాయం చేయుటంలేదు. విశాలాంధ్ర ప్రాంతంలో భారీపరిశ్రమల నిర్మాణాని కవసరమైన బొగ్గు, ఇనుము విస్తారంగా ఉన్నాయి. ఆంధ్ర, హైద్రాబాదు ప్రభుత్వాలు ఈ నెలలో ప్రవేశపెట్టిన తాజా బడ్జెటులలో పారిశ్రామికాభివృద్ధి విషయమై ఎట్టి సూచనలు లేకపోవటం శోచనీయం. వివిధ రాష్ట్రాల మధ్య పారిశ్రామికాభివృద్ధిలోగల వత్యాసాన్ని తొలగించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం వెరవేర్చటం లేదని చెప్పవలసి ఉంటుంది.

* * *

వర్గవైరుధ్యాలు లేని సోషలిస్టు సమాజస్థాపన అవసరమని నెహ్రూ అంటున్నారు. ప్రధాని నెహ్రూపై ప్రసంగం చేస్తున్న సమయంలోనే, ఆంధ్ర ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు కర్నూలులో వ్యవసాయదారుల గోష్ఠిలో ప్రసంగిస్తూ భూకమతాలకు ప్లానింగ్ కమిషన్ సూచించిన గరిష్ట పరిమితిని బహిరంగంగానిమర్శించారు. ఇట్టి పరిమితులను విధించుటద్వారా వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుందని, కూడా వాదించారు. ప్రణాళికా నిర్వహణ బాధ్యతగల ఒక రాష్ట్రముఖ్యమంత్రి, ప్రణాళిక సూచనలను బహిరంగంగా విమర్శించి అవహేళన చేయటం భూస్వామ్య వర్గప్రతినిధులే వాదించటం తీవ్రంగా గర్హించాలి.

ఇతరులకు నీతిబోధలు చేసేముందు తనఇల్లు తాను చక్కబెట్టుకోవడం విజ్ఞతకు చిహ్నం. కనుక ప్రధాని నెహ్రూ మున్ముందుగా బహిరంగంగా ప్రణాళికాసంఘం సూచనలను ఖండించేమంత్రులను అదుపులోపెట్టాలి. గుత్తపెట్టుబడిదారుల విపరీత లాభాలను తగ్గించాలి. భూసంస్కరణల కార్యక్రమాన్ని త్వరితగతిని అమలు జరిగేటట్లు చూడాలి. ఈ చర్యలను తీసుకున్నపుడే, సోషలిస్టునిర్మాణాని కవసరమైన ప్రాతిపదికలు ఏర్పడగలవు.

గలీలీ కోస్తావద్ద ఇజ్రాయల్, సిరియా పోలీసుల ఘర్షణ

జెరూసలేం, మార్చి 4

గలీలీ సముద్రం తూర్పుతీరానికు సమీపంలో ఇజ్రాయల్ పోలీసులాంచీలమీద సిరియా పోలీసులు కాల్పులు కాల్చి ఒక లాంచీని పట్టుకున్నారనీ, కాల్పులలో నలుగురు ఇజ్రాయల్ కోస్తా పోలీసులు గాయపడ్డారనీ ఇజ్రాయల్ సైనికోద్యోగి ఒకరు ప్రకటించారు. వారిలో ఇద్దరు మరణించారు.

"సిరియన్లు కాల్పులు ఆపకపోతే గాయపడిన పోలీసుల్నీ, లాంచీనీ తెచ్చుకొనేటందుకై తాముకూడా అవసరమైన చర్యలు తీసుకోకతప్పదు" అని ఇజ్రాయల్ అంతర్జాతీయ యుద్ధ విరమణ ప్యవేక్షక సంఘంద్వారా సిరియాకు వార్తను అందజేసిందని ఇజ్రాయల్ విదేశాంగశాఖ వుద్యోగి ఒకరు తెలిపారు.

గలీలీ సముద్రం తూర్పుతీరాన్లోని ఒక గ్రామానికి సమీపంలో ఇజ్రాయల్ పోలీసులాంచీలు కొందరు గూఢచారుల్ని దింపడానికి ప్రయత్నించాయనీ, వారి ప్రయత్నాన్ని భగ్నపరచడానికై సిరియా గస్తీ పోలీసులు కాల్చారనీ, ఫలితంగా రెండు లాంచీలు పారిపోయి, ఒకటి దొరికిపోయిందనీ సిరియా సైనికవుద్యోగి ఒకరు ప్రకటించారు.

ప్రజాచైతన్యానికి తోడ్పడే కళారూపాలపై దాడి

అభ్యంతరకర ప్రదర్శనాల బిల్లుపై ప్రతిపక్ష సభ్యుల విమర్శ

కర్నూలు, మార్చి 5

ప్రభుత్వ ఉద్దేశ్యాలు ఎలా వుండినా అభ్యంతరకర ప్రదర్శనాల చట్టం, ఆచరణలో ప్రజలకు చైతన్యం కలిగించేందుకు నేడు తోడ్పడుతున్న కళారూపాలను అణచివేస్తుందని, ఈ బిల్లుపై 2వ తేదీన జరిగిన చర్చల్లో ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ప్రతిపక్ష సభ్యులు సూచించిన సవ్యమయిన సవరణలు ఒక్కటిగూడ ప్రభుత్వం అంగీకరించనందున ప్రభుత్వ ఉద్దేశ్యం కూడ ఇదేనని చెప్పవలసి వస్తుందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు విమర్శించారు.

(చర్చకు సంబంధించిన వార్తలను సంగ్రహంగా లోగడ యిచ్చాము.)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రజలు తమ ఆర్థికపరిస్థితిని బాగుచేసుకోవడానికి, తమ ఐక్యతను కాపాడుకోవడానికి చేసే కృషిని "వర్గద్వేషం రెచ్చగొట్టే" పనిగా వ్యాఖ్యానం చేయరాదని ఒక సవరణ ప్రతిపాదిస్తూ ఇలా అన్నారు:

"ఈ బిల్లు ఉన్నదున్నట్లుగా చట్టమైతే చట్టబద్ధంగా కూడ ప్రజలు తమ ఆర్థిక సమస్యల పరిష్కారానికై నాటకాలద్వారా బుర్రకథలద్వారా ఆందోళన ప్రచారం సాగించడం దుర్లభమవుతుంది. వర్గవిద్వేషం రెచ్చగొట్టుతున్నారనే వ్యాఖ్యానం చేసి వాటి ప్రదర్శనాలు నిషేధించవచ్చు. నేడు భూస్వాములు, వ్యవసాయ కూలీలు, పెట్టుబడిదారులు కార్మికులు మొదలగు విభిన్న వర్గాలున్న వాస్తవాన్ని మనం విస్మరించరాదు. పీడితవర్గాలు తమ కోర్కెలను వ్యక్తం చేసే ఏనాటకం వేసినా ఏ బుర్రకథ చెప్పించినా, స్థానికంగా ఉన్న ఏ భూస్వామో, ఏ పెట్టుబడిదారో ఒక ఫిర్యాదు చేస్తేనాలు వెంటనే పోలీసు అధికారులు వాటిని ఆపివేయవచ్చు. ఈ విధంగా దోపిడీవర్గాలకు రేడియో, పత్రికలు మొదలగు బ్రహ్మాండమైన ప్రచార సాధనాలను ఉపయోగించుకొనే అవకాశమిచ్చి పీడిత వర్గాల నోరు నొక్కివేయడం న్యాయమా?"

మంత్రి సంజీవరెడ్డిగారు సమాధానమిస్తూ జమీందారులు భూస్వాములు ఇంకాఉన్నట్లు శ్రీ వెంకటేశ్వరులు భావించుకోవడం సరికాదనీ, నేడు గ్రామాల్లోఉన్నది రైతులు, కూలీలు మాత్రమేననీ నిర్ద్వంద్వంగా తమవులు పెట్టే సవ్యలను అరికట్టేందుకే ఈబిల్లుతెచ్చామనీ అన్నారు.

మూజువాణి ఓటుతో సవరణ వీగిపోయింది. తరువాత స్వర్ణ వేమయ్యగారు "బుర్రకథలను నుండి మినహాయించాలనే" సవరణ ప్రతిపాదించారు.

సవరణను వ్యతిరేకిస్తూ కాళేశ్వరరావుగారు బుర్రకథలను మినహాయిస్తే ఇక బిల్లువల్ల ప్రయోజనమేలేదన్నారు. నేడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలలో బ్రహ్మాండమైన ఆందోళన చేయడానికి కమ్యూనిస్టులకు అన్నిటికన్నా ఎక్కువఉపయోగపడుతున్నది బుర్రకథలే అనే విషయం ప్రపంచానికి తెలుసు అలాంటప్పుడు వాటిని మినహాయించడం పనికిరాదన్నారు.

మందపాటి నాగిరెడ్డి: దేశకాల పరిస్థితులు మారుతున్నవి. రాజకీయాలలో వస్తున్న మార్పుతోపాటు కళారంగంలోమార్పువస్తూన్నది. నేటిబుర్రకథలు పూర్వమన్నదూలేనంతప్రాధాన్యతవహిస్తున్నవి. కారణం అవిఅన్ని కళారూపాలకన్నా ప్రజల చైతన్యస్థాయికి దగ్గరగా ఉండడమే. ప్రజలు తమ మనోవాంఛలను ప్రతిబింబిస్తూన్న ఈ బుర్రకథలు, నాటకాలకుతండోపతండాలుగావచ్చి విని, చూచి ఆనందిస్తున్నారు. అడపాదడపా వీటివల్ల ఘర్షణ అక్కడక్కడ వస్తున్నమాట వాస్తవమే అయినా, వాటినే దృష్టిలో పెట్టుకొని, వీటిని నిషేధించడం ప్రజలపట్ల అపచారం కాగలదని హెచ్చరిస్తున్నాను. నేడు పంచవర్ష ప్రణాళికను ప్రజల్లో ప్రచారంచేయడానికి ప్రభుత్వమే బుర్రకథలకు ప్రోత్సాహమిస్తున్నది. అదే పంచవర్ష ప్రణాళికలోని లోపాలేమిటో, అవి ఏవిధంగా తొలగించాలో, ప్రజావసరాలకు ఈ ప్రణాళికను ఎలా ఉపయోగించుకోవాలో వివరించే బుర్రకథలకు ఈబిల్లు అవకాశమివ్వదు. ఇదే మేము వ్యతిరేకిస్తున్నది. మీ ఉద్దేశ్యం మేమయినా ఆవరణలో స్థానిక పోలీసు అధికారి ఏ బుర్రకథకు అనుమతివ్వాలి దేన్ని నిషేధించాలి అని నిర్ణయిస్తారు.

వావిలాల గోపాలకృష్ణయ్య: బుర్రకథలద్వారా ప్రజలను ఉత్సాహపరిచే విప్లవ సాంప్రదాయాలను సుప్రసిద్ధ కాంగ్రెసువాది కాలేటి రంగాచారి ప్రవేశపెట్టిన విషయం ప్రభుర్వదృష్టికి తెచ్చారు. ఈ జాతీయోద్యమ సాంప్రదాయాలను పోలీసుల దయాదాక్షిణ్యాలకు వదలివేయవద్దని హెచ్చరించారు.

తరువాత సుందరయ్యగారు అసలు రహస్యం బయటపెట్టినందుకు కాళేశ్వరరావుగారిని అభినందిస్తూ ఇలా అన్నారు. బుర్రకథలను రాజకీయ ప్రచారానికి ఉపయోగిస్తున్నారనే వారి ఆక్షేపణ నిజమే. జానపదగేయాలను, బుర్రకథలనూ వాటికివలె రాజకీయ ప్రచారానికి మేమూ ఉపయోగిస్తాము. మీరూ ఉపయోగించండి. ఇందులో పోటీపడదాము. అంతేకాని ఇవి మాకు అంతగా పుపయోగపడడం లేదనే దుర్ధతో వీటిని నిషేధించే ఆఘాయిత్యానికిచూనుకోకండన్నారు.

మంత్రిగారు సమాధానం చెపుతూ గాంధీని చంపిన గాడ్సేని వీరునిగా చిత్రించేటటువంటి బుర్రకథలనునిషేధించడమే బిల్లు ఉద్దేశ్యమని, ఏవో మనసుల్లో పెట్టుకొని ప్రతిపక్ష సభ్యులు గభరాపడడం సబబుగా లేదని అన్నారు.

సవరణ వీగిపోయింది.

బిల్లును చట్టంగా చేయాలనే మంత్రి ప్రతిపాదనపై పిల్లలమర్రి వెంకటేశ్వరులు, బస్వారెడ్డిశంకరయ్యగార్లు వ్యతిరేకిస్తూ ప్రసంగించారు.

ప్రతిపక్షం సవరణలు ఒక్కటి కూడ అంగీకరించకపోవడం శోచనీయమన్నారు. కనీసం మంత్రిగారు చెప్పుతున్నట్లే ఈ బిల్లును పోలీసులు, ప్రభుత్వాధికారులు దుర్వినియోగం చేయకుండా జాగ్రత్త వహిస్తారని ఆశిస్తున్నామన్నారు.

నరసింహం అప్పారావుగారు (నేమనిట్టు) లక్ష్మణదాసుగారు, అయ్యపరెడ్డిగారు (కాంగ్రెసు) బిల్లును సమర్థిస్తూ మాట్లాడారు.

వర్గవిద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని మంత్రిగారు చేసిన ఆరోపణనను సుందరయ్యగారు ఖండిస్తూ సమాజంలో వర్గాలు, వర్గపోరాటం వున్నదనీ, కమ్యూనిస్టుపార్టీ చేస్తున్నదంతా పీడిత వర్గాన్ని చైతన్యం చేయడమేనని వివరించారు. మంత్రిగారన్నట్లు గ్రామాల్లో రైతులకు కూలీలకు మధ్య కాక ప్రధానంగా భూస్వాములకు ఇతర వ్యవసాయ కూలీలు, రైతులకు వున్నదని వివరించారు. గోడ్సేలాంటి మతి దురహంకారులతో రాజీపడుతున్నది కాంగ్రెసు నాయకులే కాని కమ్యూనిస్టులు కాదని ఎత్తి చూపారు.

బిల్లుపై ఓటు జరిగింది. 92-13 ఓట్లతో బిల్లు చట్టంగా ఆమోదించారు.

జీవితభీమావ్యాపారాన్ని జాతీయం చేసినందుకు వ్యాపారస్తులఅసంతృప్తి

భారత వాణిజ్యమండలి సమాఖ్య తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 4

జీవిత భీమా వ్యాపారంలో అవకతవకలు చాలా పెరిగిపోయాయని ప్రభుత్వం చేసిన ఆరోపణలను పరిశీలించడానికి ఒక నిష్పాక్షిక విచారణ సంఘాన్ని నియమించాలని భారత వాణిజ్య పరిశ్రమలమండలి సమాఖ్య 29 వ వార్షిక సమావేశంలో తీర్మానించారు.

ప్రముఖ పారిశ్రామికవేత్తలు శ్రీ లాల్‌చంద్ హీరాచంద్ దోషీ, శ్రీ జి. డి. సోమానీ తీర్మానాన్ని గట్టిగా సమర్థిస్తూ ప్రసంగించారు. భీమావ్యాపారంలో అవకతవకలున్నాయని ఆర్థికమంత్రి పార్లమెంటులో ఆరోపించారే కాని వాటికి రుజువులు మాత్రం ఆయన చూపలేదన్నారు.

ప్రయివేటు రంగంమీద ఒకరకం దుష్ప్రచారం సాగుతున్నదనీ యీ ప్రచారాన్ని కట్టిపెట్టవలసిందని మనం లేచి చెప్పవలసిన అవసరం వున్నదని శ్రీ దోషీ అన్నారు. ఏ విషయంలోనైనా అనుమానంవస్తే నిష్పాక్షిక విచారణ జరిపించాలన్నారు.

జీవితభీమా వ్యాపారాన్ని ప్రభుత్వం జాతీయంచేసిన విధానం నిరాశాజనకంగా అసంతృప్తికరంగా వుందని వర్ణిస్తున్న ఈ తీర్మానాన్ని ఇద్దరేఇద్దరు ప్రతినిధులు వ్యతిరేకించారు.

జీవితభీమా వ్యాపారాన్ని ఒక్క కార్పొరేషన్ ద్వారా కాకుండా సుమారు ఒక అరడజను కార్పొరేషన్ల ద్వారాసాగించినప్పుడే వ్యాపారంలో స్పర్థవుండి అది పెరుగుతుందని వారు తమ తీర్మానంలో సూచించారు.

ప్రభుత్వం తలపెట్టిన వాణిజ్య కార్పొరేషన్ స్థాపనను విరమించవలసిందని కోరుతూ సభవారు మరొక తీర్మానం చేశారు.

ఆర్థిక రంగంలో మధ్యేమార్గం

శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 4

ఆర్థిక రంగంలోకూడాభారతదేశం మధ్యేమార్గం అవలంబించుతోందనీ, ప్రపంచంలోని ఏ కూటమితోను కలిసిపోకుండా ముందుకు పోవాలనుకుంటోందని ప్రధాని నెహ్రూ భారత వాణిజ్య మండలి సాంవత్సరిక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.(ప్రసంగంలో కొన్ని భాగాలను నిన్న యిచ్చాము) శ్రీ మంగళదాస్ ఇంకా ఇలా అన్నారు:

నిర్మాణయుతంగా ఉన్న జవుళి పరిశ్రమ విదేశ మారకాన్ని చాల సంపాదించగలదు. ఈ పరిశ్రమాభివృద్ధికి ఒక పరిమితి పెడితే మన ఎగుమతులను ఎక్కువ చేయలేము సరికదా అంతరంగికంగా మిల్లులట్టి, చేనేతబట్ట ధరలుకూడా పెరిగిపోతాయి. సుమారు 1200 కోట్ల రూపాయల ఆర్థిక వెలామణీ అవసరమని మనం అనుకుంటున్న దశలో ధరలవిషయం చాల జాగ్రత్త వహించాలి.

వైద్రేనటు, ప్రభుత్వ రంగాలకు ద్వితీయ ప్రణాళికలో చేసిన కేటాయింపులు మార్పు చేసుకోడానికి అంచుబాటులో వుండాలి. ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉండాలి. ప్రణాళిక బద్ధమైన, ప్రధానమైన ఒక పంథాలో భాగంగా నేనుదీనిని అర్థం చేసుకోగల్గుతున్నాను. ఈవిధానంతో మేము పూర్తిగా ఏకీభవించలేకపోయినా ప్రస్తుతం ఉన్న నిబంధనలు, అదుపులు ద్వారాను, ఆర్థికరంగంలో కీలకభాగాలపై ప్రభుత్వం యాజమాన్యం వహించడం ద్వారాను ఈ ఆశయాలను సాధించవచ్చునని మా నమ్మకం.

జీవితభీమావ్యాపారం పోటీ ఉన్నప్పుడే అభివృద్ధి పొందుతుంది. అందు కనువుగా కనీసం అరడజను కార్పొరేషన్లను నెలకొల్పాలని భారత పారిశ్రామిక వాణిజ్యమండలి అధ్యక్షుడు శాంతిలాల్ మంగళదాస్ మండలి వార్షికోత్సవసభలోఅన్నారు.(ప్రసంగంలో కొన్ని భాగాలను నిన్న యిచ్చాము) శ్రీ మంగళదాస్ ఇంకా ఇలా అన్నారు:

నిర్మాణయుతంగా ఉన్న జవుళి పరిశ్రమ విదేశ మారకాన్ని చాల సంపాదించగలదు. ఈ పరిశ్రమాభివృద్ధికి ఒక పరిమితి పెడితే మన ఎగుమతులను ఎక్కువ చేయలేము సరికదా అంతరంగికంగా మిల్లులట్టి, చేనేతబట్ట ధరలుకూడా పెరిగిపోతాయి. సుమారు 1200 కోట్ల రూపాయల ఆర్

బజారుధరలు

విజయవాడ, మార్చి 5
(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం ధరలు

మేలిమి పాట్లా	101	4 0
మాసా	100	8 0
నవరసు	65	0 0
వెండి 100 తులములు	177	0 0
1 తులము	1	13 0

ధాన్యం ధరలు

కొత్తవి మాత్రమే

24 నెంబరు	24	0 0
వంకసన్నాలు	21	12 0
12 నెంబరు	21	4 0
అక్కుళ్ళు	21	4 0
కుసుమ	21	0 0
కొణామణి	21	0 0

బియ్యం ధరలు

కొత్తవి

24 నెంబరు	52/-	52	8 0
వంకసన్నాలు		49	0 0
12 నెంబరు		47	0 0
అక్కుళ్ళు		47	0 0
కుసుమ		46	8 0
కొణామణి		46	8 0

అపరాల ధరలు

మినుములు 240 పౌనులు		56	0 0
కందులు		34	0 0
నల్లపెసలు (మాగాణి)	35/-	40	0 0
పచ్చపెసలు 230 పౌ॥		45	8 0
పచ్చపెసలు(మెట్టవి)	43/-	44	0 0
సెనగలు (దేశవాళీ)		37	0 0
సెనగలు (పంజాబు)		33	8 0
పనియాలు 90పౌనులు	31/-	32	0 0
ఉలవలు		31	8 0
ఆముదాలు		31	0 0
పంచదార (ఉయ్యూరు)		91	6 0
బెల్లం మణుగు	3 8 0	4 4 0	
మిర్చి ,,	18/-	28	0 0
రేగుపల్లి ,,		1	8 0
వెల్లుల్లి ,,		4	12 0
చింతపండు	4 12 0	7	8 0
నువ్వుల నూనె (మణుగు)		20	8 0
కొబ్బరినూనె డబ్బా		24	0 0
పేరు సెనగపప్పు	177పౌ॥51-0/52		0 0
,, నూనె మణుగు		14	6 0
,, కేక్ 160 పౌ॥		13	9 0
,, మడ్డిపిండి 160 పౌ॥		15	4 0
కొబ్బరికాయలు 1,000:		142	0 0
పసుపు పుట్టి	200/-	270	0 0
సంచులు 100		103	0 0

విజయవాడ మార్కెట్

27-2-56 నుండి 4-3-56 వరకు
ధరల సమీక్ష

విజయవాడ, మార్చి 4

వెండి – బంగారం

ఈ వారంలో బంగారం ధర కొద్దిగా పెరిగింది. వెండి ధర యథాతథంగానే యున్నది.

ధాన్యం – బియ్యం

ఈ వారంలో, పెరిగిన ధరలు, యథాతథంగా నిలకడగానే వున్నయ.

అపరాలు

అపరాల మార్కెట్టు కూడా ఏమంత మార్పులేదు – పంచదార ధర పెరిగింది – మిర్చి ధర బాగా పెరిగింది – వేరుశెనగనూనె, పప్పు ధరలలో కొంచెం పెరుగుదల ఉన్నది. ప్రభుత్వం విధించిన ఎక్సైజుసుంకం మూలంగా నూనె ఒక్కసారిగా పెరిగింది – పసుపు, సంచుల ధరలు యథాతథంగా వున్నవి.

మొత్తంమీద యీ వారం మార్కెట్టు ధరలు నిలకడగా వున్నట్లు చెప్పవచ్చు.

కళా ప్రదర్శనాలపై ఆంక్షలు

ఉపసంహరించుకోవాలని ఆంధ్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు

జాలాపుట్టు, మార్చి 1

నాటకాలు, బుర్రకథలు తదితర వైజ్ఞానిక ప్రదర్శనాలను నిషేధించేందుకు పూనుకున్న ఆంధ్ర ప్రభుత్వ చర్యను ఖండిస్తూ విశాఖజిల్లా నర్సీపట్నం తాలూకా జలాపుట్టు ఆదర్శ బుర్రకథ దళంవారు ఒక ప్రకటన చేశారు. సోదర వైజ్ఞానికదళాలు, నాటక సమాజాలు ప్రభుత్వం తలపెట్టిన ఈ చర్యను విరమించే వరకు ఆందోళన చేయాలని కోరారు.

ఇదేవిధంగా పల్నాడు తాలూకా లలితకళాసమితి ఉపాధ్యక్షులు శ్రీ టి. రామాంజనేయులుగారొక ప్రకటనచేస్తూ కళారూపాలపై ఆంధ్ర ప్రభుత్వం దాడిచేయ పూనుకొన్నందుకు తమ తీవ్రనిరసనను తెలియజేశారు. అభ్యుదయ కానుకులు దీన్ని ప్రతిఘటించేందుకు ఆయత్తం అవాలని విజ్ఞప్తిచేశారు.

జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు పదవులు

ప్రాథమికోపాధ్యాయులకు సగం కేటాయించాలని రేపల్లెతాలూకా ఉపాధ్యాయ మహాసభ అభ్యర్థన

రేపల్లె, మార్చి 1

స్కూళ్ళ జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల నియామకం సందర్భంలో ప్రాథమికోపాధ్యాయులకు నూటికి యాభై స్థానాలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ గుంటూరు జిల్లా రేపల్లెతాలూకా ప్రాథమికోపాధ్యాయ మహాసభలో తీర్మానించారు.

ఈ సభ రేపల్లె టైలుపేట పంచాయితీబోర్డు స్కూలులో ఫిబ్రవరి 25, 26 తేదీలలో జరిగింది. మహాసభకు పట్టణ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ నేతి వెంకటరమణగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. గోపాలకృష్ణమూర్తి, గుత్తికొండ లక్ష్మీనారాయణ, యడంచెన్నయ్య(ఎం.ఎల్.ఎ.) అనగానిభగవంతరావు(ఎం.ఎల్.ఎ.), సింగరాజు రామకృష్ణయ్య, మండలి సుబ్రహ్మణ్యం గార్లు విద్యావిధానాన్నిగూర్చి, ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలనుగూర్చి ఉపన్యసించారు.

సభలో ఆమోదింపబడిన తీర్మానాలలో మరికొన్ని ఇవి: ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు డ్యూటీ అలవెన్సు నెలకు అయిదు రూపాయలచొప్పున ఇవ్వాలి. ఎయిడెడ్ పాఠశాలల బిల్లులు పంపేటప్పుడు నాటి పోస్టులు ఖర్చులు మేనేజర్లు, ఉపాధ్యాయులు భరిస్తున్నారు. ఆ ఖర్చులను, బిల్లులుమార్చడానికివచ్చేటప్పుడు తగిలే ప్రయాణ ఖర్చులను మూరాన్ని బట్టి ఇవ్వాలి. ఎయిడెడ్, జేసిక్ మేనేజర్లకు గత మూడుసంవత్సరాలనుండి పైనల్ గ్రాంటులో కోతలు పెడుతున్నారు. ఈ విషయమై పునరాలోచించి న్యాయంగా రావలసిన గ్రాంటును తిరుగా ఇప్పించాలి.

శ్రీ బి. రామలింగయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ గోగినేని సుబ్బారావు గారు కార్యదర్శిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ప్రాథమిక విద్యా విషయిక సభలు

మూడు నెలలకు ఒకసారి జరపాలని తిరువూరు తా॥ ఉపాధ్యాయసభ విజ్ఞప్తి

గంపలగూడెం, మార్చి 1

ప్రాథమికవిద్య అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రతినిధులు, ప్రజలతో ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయం త్రైపాక్షిక సమావేశాలు జరపాలని కోరుతూ కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయ మహాసభలో తీర్మానించారు. 1956 మార్చి నుండి టీచర్ల పోస్టులను తగ్గించే కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని, గ్రాంట్లనుండి కోతలను తిరుగా ఇప్పించాలని పేరొకతీర్మానంచేశారు.

ఈ సభ గంపలగూడెంలో ఫిబ్రవరి 25, 26 తేదీలలో జరిగింది. శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్యగారు అధ్యక్షత వహించారు.

తిరువూరు నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పేటబాపయ్యగారికి ఉపాధ్యాయుల తరఫున సన్మాన పత్రం సమర్పించబడింది.

శ్రీయుతులు పేటబాపయ్య, ఊటుకూరు సత్యనారాయణ, కోటగిరి సీతారామమూర్తిగార్లు ఉపాధ్యాయుల కోర్కెలను బలపరచుతూ ఉపన్యసించారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆటల కార్యక్రమంలో, వైజ్ఞానిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు చూచే నిమిత్తం సుమారు రెండువేల మంది ప్రజలు హాజరయ్యారు.

శ్రీ దొండపాటి డేవిడ్ గారు అధ్యక్షులుగా, శ్రీ ధీమాల సంజీవి గారు కార్యదర్శిగా మరో 14 మందితో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

పంతుళ్లకు యూనిఫారం దుస్తులు

ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి

తిరుత్తని, మార్చి 1

పంతుళ్ళకు తగువైన యూనిఫారం దుస్తులను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని కోరుతూ చిత్తూరుజిల్లా తిరుత్తని ప్రాథమికోపాధ్యాయ యూనియన్ కౌన్సిలర్ల సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం తిరుత్తనిలో ఫిబ్రవరి 15 వ తేదీన జరిగింది. మారుమూల కేంద్రాల నుండి 40 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. శ్రీ పి. వెంకట్రాజు గారు అధ్యక్షత వహించారు.

చర్చల అనంతరం జిల్లా మహాసభను తిరుత్తనిలో ఏప్రిల్ నెలలో జరపాలని నిర్ణయించారు.

నూతన సంవత్సరానికి శ్రీ ఎం. గోవిందస్వామి నాయుడుగారు అధ్యక్షులుగా, శ్రీ బచ్చల మునికన్నయ్యగారు కార్యదర్శిగా తాలూకా ప్రాథమికోపాధ్యాయ యూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

విశాఖ ఆస్పత్రి పనివారి తగాదా

ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకోవాలని వినతి

గుంటూరు, మార్చి 1

విశాఖ ఆస్పత్రి పనివారి తగాదా విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకొని, వారి కోర్కెలను అంగీకరించుతూ వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని గుంటూరు ఆస్పత్రి పనివారల సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

తీర్మానం నకళ్ళు ఆంధ్ర ఆరోగ్య శాఖామంత్రికి, లేబర్‌కమిషనర్‌కు, మెడికల్ సూపరింటెండెంటు (మద్రాసు)కు, విశాఖ కింగ్ జార్జి ఆస్పత్రి సూపరింటెండెంటుకు పంపించారు.

రాజమండ్రిలో నాటక పోటీలు

లలితకళా నికేతన్ ఆధ్వర్యాన

రాజమండ్రి, మార్చి 1

1956 మే మొదటి వారంలో తెలుగు నాటక పోటీలు జరిపేందుకు రాజమండ్రి లలితకళా నికేతన్ కార్యవర్గం తీర్మానించింది.

కార్యవర్గం గత నెల 26 వ తేదీన స్థానిక ఎస్. ఆర్. సి. హైస్కూలులో శ్రీ ఎర్రు పార్థసారథిగారి అధ్యక్షతన సమావేశమైంది.

తెలుగు నాటకకళలో అనుభవం గల నలుగురితో సలహాకమిటీ నొకదానిని ఎన్నుకున్నారు. సలహా కమిటీలో ఆంధ్రయూనివర్శిటీ రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామి, శ్రీ భిమిడిపాటి కామేశ్వరరావు, డాక్టరు గరికిపాటి రాజారావు, కాప్టెన్ టి. కనకరాజు ఎఫ్. ఆర్. సి. ఎస్. (లండన్) గారలు ఉన్నారు.

ఈ సమావేశానికి శ్రీయుతులు టి. కనకరావు, జి. రాజారావు, వై. వెంకటరావు, ఎ. కామరాజు, ఎం. సీతారామయ్యగార్లు ప్రత్యేకంగా ఆహ్వానించబడ్డారు.

విజయనగరం

లంకాపట్నం యువజనసంఘ కార్యవర్గం శ్రీ అప్పల పైడియ్యగారి అధ్యక్షతన సమావేశమై తెలుగుప్రాంతాలన్నిటితో విశాలాంధ్ర నిర్మాణం జరగాలనీ, బుర్రకథలు, నాటికలపై ఎట్టి నిర్బంధాలు విధించరాదని కోరుతూ తీర్మానాలు చేశారు. అనంతరం కార్యవర్గ ఉపాధ్యక్షులుగా శ్రీ పి. గున్నయ్యగారినీ, సహాయకార్యదర్శిగా శ్రీ సోము పైడిరాజుగారిని ఎన్నుకున్నారు.

మోటారు వర్కర్లకు మితిమీరిన పని

కడప గౌసియా రోడ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో

కడప, మార్చి 1

కడపలోని పెద్ద మోటారు కంపెనీలలో ఒకటైన గౌసియా రోడ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీవారు కార్మికులచే మితిమీరిన పని చేయించుకుంటున్నారు. ఉదయంనుండి సాయంత్రం వరకు బండ్లపై పోయివచ్చిన డ్రైవర్లు, కండక్టర్లు తిరిగి షెడ్డులో పనిచేయవలసి వుంటుంది. కడప-కనిగిరి బండి మధ్యాహ్నం 2 గంటల లోపలే కడప చేరుకొన్నా రాత్రి 9 గంటల వరకూ షెడ్డులో వర్కర్లు వుండవలసి వుంటుంది.

శుక్రవారంనాడు సుహృన్మరీయులకు, ఆదివారంనాడు హిందువులకు సెలవులు ఇవ్వబడుతూన్నట్లు మాపేరుదుకు కంపెనీలో ఒక బోర్డు మాత్రం తగిలించబడింది. కాని అలాగ ఎవ్వరికి సెలవులుగాని, ఆఫ్‌లుగాని ఇవ్వడం లేదు. ఆఫ్‌లు ఇవ్వబడిన సమయంలో కేవలం షెడ్డులో పని చేయించుకొనడంగాక ముగ్గు రాళ్ళు, వడ్లు మోయడం వగైరాపనులన్నీ చేయించుకొంటున్నారు.

ఇలాగ చేసిపెట్టకపోతే తొలగింపబడుతామని, మితిమీరిన బండకష్టం చేయడంతో కార్మికుల ఆరోగ్యాలు చెడి వ్యాధులపాలవుతున్నారు.

ఈ విధంగా అదనపు పనిచేయించుకొనే అలవాటు మహమీరీ, రహమత్, మహమ్మద్ హుసేన్ కంపెనీలలోకూడ కొనసాగుతూంది.

బంజరు సాగుదార్లపై తొలగింపు నోటీసులు

ఉపసంహరించుకోవాలని కోవూరుతాలూకా రైతుసంఘ కార్యవర్గం విజ్ఞప్తి

కోవూరు, మార్చి 3

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా రైతుసంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల శ్రీ భీమవరం శేషయ్యగారి అధ్యక్షతన జరిగింది. చర్చల అనంతరం క్రింది తీర్మానాలు ఆమోదించారు.

పది రూపాయల లోపు శిస్తులను రద్దుచేస్తామని చెప్పిన కాంగ్రెసు ప్రభుత్వమే నేడు రూపాయికి పైగా శిస్తు చెల్లించే పేద రైతాంగంపై కూడా సర్‌చార్జీని విధించడానికి బూనుకోవడం గర్హనీయం. ప్రభుత్వం ఇప్పటికైనా రైతాంగంయొక్క దుస్థితిని గుర్తించి రు. 50 లు లోపు శిస్తుకట్టే వారిపై ఎట్టి సర్‌చార్జీ విధించరాదనీ, రు50లకు పైన శిస్తుకట్టేవారిపై వృద్ధిక్రమసారంగా సర్‌చార్జీలు, వేయాలని సూచించారు. పదిరూపాయలులోపు శిస్తులన్నింటినీ పూర్తిగా రద్దుచేయాలని విజ్ఞప్తిచేశారు.

బంజరు సాగుదార్లకు జారీచేసిన తొలగింపు నోటీసులు ఉపసంహరించుకోవాలని కోరారు. కలుజు మట్టానికి పైనున్న బంజర్లన్నీ సాగుదార్లకే పట్టాలకివ్వాలని సూచించారు.

తాలూకా ఇరిగేషన్‌బోర్డులో రైతుసంఘాలకు ప్రాతినిధ్యం యివ్వాలని విజ్ఞప్తిచేశారు.

నందికొట్కూరు-నంద్యాల రోడ్డుపని

త్వరలో ప్రారంభించాలని తాలూకా కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

నంద్యాల, మార్చి 4

నంద్యాల-నందికొట్కూరు రోడ్డు పనిని త్వరలో ప్రారంభించాలని కోరుతూ నంద్యాల తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఈ దిగువ ప్రకటన చేస్తున్నది.

నంద్యాల నందికొట్కూరు రోడ్డును పక్కారోడ్డుగా తయారు చేయాలని ప్రజలు సంవత్సరాల తరబడి ఆందోళన చేస్తున్నారు. 4, 5 నెలల క్రితం రోడ్డు సర్వే, డ్రెజ్జీల నిర్మాణానికి స్థానాన్వేషణ కొరకు యింజనీయర్లు తిరిగారు. రోడ్డు తయారయినట్లే తీపిమాటలు చెప్పి వూరుకొన్నారు. మరొక్క నెల గడువుమాత్రమే నెల 55-56 సంవత్సరంలో బొత్తిగా పని జరుగలేదు.

1956 జూన్, జులై మధ్యవర్షాలు ప్రారంభం కాకముందే రోడ్డు పనిని ప్రారంభించి, బ్రిడ్జీలు వెయిస్తూన్న పెద్ద పనులు మినహాయించి మొత్తం రోడ్డును పూర్తి చేయవలసి వుంది. 10 గ్రామాల ప్రజల రాకపోకలకు, రైతులు, వ్యాపారస్తులు తమ సరుకులు అమ్మటానికి, తమకు కావలసిన సరుకులు కొనటానికి యీ రోడ్డు అత్యంత ప్రయోజనకరం.

ఇంతవరకు రోడ్డుపై వేల రూపాయల మట్టిపని చేయించటం జరిగింది. వర్షాకాలం చేసినపని వృథాకావటం, అసలు రోడ్డు వుపయోగానికి రాకుండా పోవటం సంప్రదాయ సిద్ధంగా జరుగుతున్నది.

అనవసర వ్యయాన్ని తగ్గించుటకు మెటల్ రోడ్డు నిర్మాణమే శరణ్యమని ప్రభుత్వానికి వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. 32 మైళ్ళ రోడ్డులో యిప్పటికే 6 మైళ్ళ వరకు మెటల్ రోడ్డు వుంది. మిగతా 26 మైళ్ళు మెటల్ రోడ్డు వేయవలసిన అవసరముంది. సుమారు 8 లేక 9 లక్షల రూపాయల ఖర్చుతో రోడ్డు పూర్తవుతుంది. నంద్యాల, పోలూరు, కొరటమర్రి మీదుగా రోడ్డు ప్రారంభించవలసివుంది. అప్పుడే గోరుకల్లు, కొట్టాల, జూటూరు, దుర్వేసి, మునగాల, పోలూరు, గ్రామాలకు రోడ్డు వుపయోగకరంగా వుంటుంది.

కొరటమర్రి దగ్గర 'కుందూ'నదిపై వంతెన కట్టుటకు స్థలం అనుకూలంగా వుందని యింజనీయర్లు అభిప్రాయాన్ని వెలుబుచ్చినట్లు తెలుస్తుంది. కనుక రోడ్డును ఎక్కువ గ్రామాలకు వుపయోగపడునట్లు మరుటను నిర్ణయించాలి. 1956 వర్షాలు ప్రారంభం కాకమునుపే రోడ్డుపని పూర్తి కావాలి.

ఒక్కరో, ఇద్దరో కంట్రాక్టరులకు పని భారమంతా అప్పగిస్తే లాభాపేక్షతో సంవత్సరాల తరబడి పని పూర్తి చేయకుండా ఆలస్యం చేస్తూ వుంటారు. అందువల్ల కొద్దికొద్దిగా పనిని విభజించి ఎక్కువ సంఖ్యలో కంట్రాక్టర్లను తీసుకుంటే ఈ సంవత్సరమే పని పూర్తవుతుంది.

సవరణ

నేడు పోలీ ఉదయం పత్రికలలో ప్లుంట్ల హత్యకేసుకు సంబంధించిన వార్తలలో, లండన్ కాలంలో, 'కోర్టు తీర్పు' అను సమాచారంగు. క్రింద ఉన్న మాధవపేంలోని విషయాలు మేజిస్ట్రేటు చెప్పినవి. అని కోర్టు తీర్పులో భాగాలు కావు—సం.

ప్రోనోట్ల అపహరణ

నాగులాపల్లి గ్రామునసబుకు శిక్ష

అనకాపల్లి, మార్చి 1

అనకాపల్లి తాలూకా నాగులాపల్లి గ్రామ మునసబు మళ్ళ రామునాయుడు, మునగపాక కాపునడ్డుడు ఆడారి గోవిందరాజులు కలిసి, అనకాపల్లి నివాసి సిద్ధాంతి సుందరమ్మను మోసం చేసి, అయిదు ప్రోనోట్లు అపహరించారనే నేరంపై, ఎలమంచిలి సబ్ డివిజల్ మేజిస్ట్రేటు ఒక్కొక్కరికి నాలుగు మాసాలు సాదా శిక్ష, రు. 150 ల జరిమానా (జరిమానా కట్టకపోతే, నెలన్నర సాదా శిక్ష) విధిస్తూ తీర్పునిచ్చారు.

వాది తరఫున శ్రీ కాశి విశ్వనాథం గారు వాదించారు.

మునిసిపల్ అధికారిని కొట్టినట్లు పెట్టిన కేసు ప్రోసిదేత

అనకాపల్లి సైకిల్ షాపు యజమాని శ్రీ కేతా సూర్యనారాయణగారు హద్దుమీరి మునిసిపల్ ఆఫీసులో ప్రవేశించి, అధికారిని కొట్టినట్లు స్థానిక పోలీసులు పెట్టినకేసు కొట్టివేయబడింది.

ముద్దాయితరఫున శ్రీ జెట్టి సూర్యారావు (ఎలమంచిలి) గారు వాదించారు.

'దక్షిణప్రదేశ్' ప్రతిపాదనను చర్చించేందుకై మార్చి 15 న కర్నాటక కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశం ఒకటి జరుగుతుంది.

తెప్పలు

బరువులెత్తే పోటీల నుండి ఆంధ్ర ప్రముఖుని తొలగింపు

మహాశయా,

శ్రీ కామినేని ఈశ్వరరావుగారు పాటియాలాలో జరిగిన బరువులెత్తే జాతీయ పోటీలలో పాల్గొనకుండా ఆటంకాలు కల్పించబడినట్లు తెల్సుకుని విచారించని క్రీడాభిమానులెవ్వరూ వుండరు.

రాష్ట్ర ఒలింపిక్ సంస్థవారు జాతీయ పోటీలలో పాల్గొనడానికి శ్రీ ఈశ్వరరావుగారిని పాటియాలకు తీసుకు వెళ్ళారు. భారతదేశం తరఫున శ్రీ ఈశ్వరరావుగారిని హెల్సింకీలో జరిగిన బరువులెత్తే ప్రపంచ పోటీలకు పంపినప్పుడు భారత వెయిట్ లిఫ్టింగ్ సంస్థవారు ఆయనకు రూ. 1900 లు ఖర్చులక్రింద ఇచ్చారట. ఆ మొత్తాన్ని ఈశ్వరరావుగారు చెల్లిస్తేగాని వారిని పోటీలలో పాల్గొనివ్వమని వై సంస్థవారు పాటియాలలో పేచీపెట్టారు.

భారత వెయిట్ లిఫ్టింగ్ సంస్థవారు తనను హెల్సింకీకి పంపేముందు యిట్టిషరతు వుందని తెలపలేదనీ, తెలిపివుంటే హెల్సింకీ వెళ్ళడం మానుకునేవాడినని, తాను నాల బీదవాడినని ఈశ్వరరావుగారు చెప్పుకున్నారు. కాని వెయిట్ లిఫ్టింగ్ సంస్థవారు ఈశ్వరరావుగారిని పోటీలలో పాల్గొనడానికి పిల్లేదన్నారు. అప్పుడు అక్కడవున్న ఆంధ్ర క్రీడామానులందరూ సమావేశమై వెయిట్ లిఫ్టింగ్ సంస్థవారికి హామీ నివ్వడానికి సిద్ధపడ్డాం. కాని వారందుకు అంగీకరించలేదు. ఆంధ్ర వెయిట్ లిఫ్టింగ్ సంస్థవారు హామీయిస్తే అంగీకరిస్తామన్నారు. కాని ఆంధ్రసంస్థ వారందుకు సిద్ధపడలేదు. ఆంధ్రసంస్థవారు హామీనివ్వడానికి సిద్ధపడకపోవడం శోచనీయం. అవమానకరం. ఒక ప్రఖ్యాత ఆంధ్ర నిపుణుని డబ్బుకట్టలేదని పోటీనుండి తొలగించుతుంటే ఆంధ్రసంస్థ ఉపేక్ష వహించడం సహించరానిది. ఆంధ్ర సంస్థవారు ఇప్పటికైనా మేల్కొని ఈశ్వరరావుగారికి ఆర్థికసహాయంచేసి మెల్బోర్న్‌లో జరుగనున్న ప్రపంచ పోటీలకుపంపి ఆంధ్ర పేరుప్రతిష్టలను నిలబెట్టాలని కోరుతున్నాను.

ఆసియా రికార్డును అధిగమించిన ఈశ్వరరావుగారు ప్రపంచ పోటీలలో మనదేశ గౌరవప్రతిష్టలను నిలబెట్టగలవనడం సందేహంలేదు. ప్రజలు, ప్రభుత్వం వారుకూడ ఈశ్వరరావుగారికి విరాళాలిచ్చి తోడ్పడాలి. సమయం మించిపోలేదు. ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు పోటీదార్లు ఎన్నికకు ఒకటి రెండు నెలలుంది. కనుక ఆంధ్ర వెయిట్ లిఫ్టింగ్ సంస్థవారు, ప్రభుత్వము, ప్రజలూ ఈశ్వరరావుగారికి చేయూతనిచ్చి ప్రోత్సహించవలెనని కోరుతున్నాను.

ఇట్లు,
ఒక ఆంధ్రక్రీడాభిలాషి.

చేతాపల్లెలో పోస్టులు

అసౌకర్యం

మహాశయా!

అనంతపురంజిల్లా గుత్తితాలూకా చేతాపల్లిగ్రామ జనసంఖ్య 2500కు పైబడిఉన్నా, ఇచ్చట పోస్టు సౌకర్యంలేదు. రాజకీయపార్టీలు, రైతు సంఘం, పంచాయితీబోర్డు, కో-ఆపరేటివ్ సొసైటీ, వయోజన విద్యాకేంద్రం మున్నగు ప్రజా సంస్థలు ఏర్పడి పనిచేస్తున్నాయి. అయినా బ్రిటిషువారి హయాంలో మాదిరిగానే ఇప్పటికీ వారానికొకసారి ఉత్తరాలు, మనియార్డర్లు బట్వాడా చేయటం విచారకరం. మనియార్డర్లు పంపాలంటే 7 మైళ్ళలో నున్న గుత్తి పోస్టాఫీసుకు వెళ్ళాల్సి వస్తున్నది. ఈ ఇబ్బందులను లోగడనన్నో సార్లు పోస్టులు అధికార్లకు తెలుపుకున్నాం. కాని ఫలితం శూన్యం. ఇప్పటికైనా పోస్టులు అధికార్లు ఇచ్చట వెంటనే బ్రాంచి పోస్టాఫీసు ఒకటి దానిని నెలకొల్పాలని కోరుతున్నాం.

బట్టల వెంకట్రామిరెడ్డి,

గురమ్మపాలెం

వెయ్యి-మనురవాడ కమ్యూనిటీ అభివృద్ధి పథకాలలో భాగమయిన మనమ్మపాలెం గ్రామంలో ఇటీవల పాఠశాల వార్షికోత్సవ సభ జరిగింది. సభకు శ్రీ యస్. రాఘవన్ (గ్రామ కిట్టర్) గారు అధ్యక్షత వహించారు. హరిజనుల సాంఘిక, ఆర్థికాభివృద్ధికి కృషి చేయవలసిన ఆవశ్యకతను వివరిస్తూ సభలో పలువురు ప్రసంగించారు.

జంగారెడ్డిగూడెం డాక్టరు అన్యాయాలు

మహాశయా!

కోయ ప్రదేశాలలో శీతాకాలమందు మలేరియా జ్వరాలు, రోగాలు తరుచు వస్తుంటాయి. వీటి నివారణకై ప్రభుత్వం వారు జంగారెడ్డిగూడెం డాక్టరును ఏర్పాటు చేశారు. ఏజన్సీ ప్రాంతంలోవున్న బుట్టాయిగూడెం తీసుకు వస్తున్న మందులను, తనఆశ్రితులకు సరిపుచ్చి, పేదవారికి ఇవ్వడంలేదు. పోయి అడిగితే, "ప్రభుత్వంవారు మాకుమందులు సరఫరా చేయడంలేదు. టీటీ వ్రాసి ఇస్తాను. కొనుక్కు తెచ్చుకోండి. ఆ మందు మీకు ఇంజెక్షన్ చేస్తాను" అని చెబుతున్నారు. ప్రభుత్వ సహాయము ఉన్నప్పటికి చాలమందికి అందుబాటులో లేదు. డాక్టరు అన్యాయాలను ఖండించి, పేదలకు పూర్తి వైద్య సహాయం లభించేట్లు చేయాలని కోరుతున్నాను.

ఇట్లు,
కోనేటి భద్రాచలం,
పైలరు, రెడ్డిపోలవరం (ప. గో. జిల్లా)

ఆంధ్రరాష్ట్రంలో రైతుసంఘ సభ్యత్వం

మార్చి 20 వరకు చేర్పించే అవకాశం

విజయవాడ, మార్చి 5

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు గారు దిగువ ప్రకటన చేస్తున్నారు.

అఖిలభారత రైతుసంఘ కార్యాలయంనుండి ఇటీవల వచ్చిన సర్క్యులరు ననుసరించి రైతుసంఘ సభ్యత్వాన్ని రసుంతోసహా మనంకేంద్రానికిమార్చి నెలాఖరుకు పంపాల్సివుంది. దీనిప్రకారం మార్చి 20 వ తేదీవరకు సభ్యత్వాన్ని చేర్పించడానికి అవకాశం వస్తోంది. ఈ అవకాశాన్ని జిల్లా, తాలూకాసంఘాలు వినియోగించుకోవాలని, సభ్యత్వాన్ని, రసుంతోసహా రాష్ట్ర సంఘానికి మార్చి 25 కు పంపాలని కోరుతున్నాను.

శ్రీ సాంబమూర్తి జన్మదినోత్సవం

వాయిదా

కాకినాడ, మార్చి 3

మహామహి శ్రీ బులుసు సాంబమూర్తి గారి జన్మదినోత్సవం ఏప్రిల్ 21 వ తేదీవరకు వాయిదా వేసినట్లు ఉత్సవ కమిటీ కార్యదర్శి స్వామిసత్యప్రకాశ్ గారు ఇవాళ ప్రకటించారు.

ఈ ఉత్సవం ఈ నెల 10 వ తేదీన జరగాల్సి ఉంది. ఈ సందర్భంలో ఏర్పడిన కమిటీవారు నిన్నటిరోజున సమావేశమై పై విధంగా తీర్మానించినట్లు శ్రీ ప్రకాశ్ ప్రకటించారు.

ఆంధ్ర గవర్నర్‌కు కలకత్తా ఆంధ్రుల సన్మానం

కలకత్తా, మార్చి 4

కలకత్తాలోని ఆంధ్రసంఘం వారు నేడు ఆంధ్రగవర్నర్ త్రివేదిని సన్మానించారు.

గవర్నర్ల, రాజప్రముఖుల సమావేశానికి హాజరైన శ్రీ త్రివేది కర్నూలుకు వెడుతూ ఇక్కడికి వచ్చిన సందర్భంలో ఇక్కడి ఆంధ్ర సంఘంవారు ఆయన గౌరవార్థం సన్మాన సభ జరిపారు.

ఆంధ్ర సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రావు సభలో ప్రసంగిస్తూ కలకత్తా నగరంలోనూ, కలకత్తా చుట్టుపట్లా మూడు లక్షల మంది ఆంధ్రులున్నారని తెలిపారు. నగరంలో ఆంధ్రులకు తగిన సౌకర్యాలను కల్పించడంతోపాటు కృషి చేయడమే గాక బెంగాలీ, తదితర ప్రజలతో స్నేహ సంబంధాలను ఏర్పరచుకోడానికి యత్నిస్తున్నామని తెలిపారు.

దామోదరలోయ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. యస్. రాజు, గవర్నర్ త్రివేది దంపతులను సభికులకు పరిచయం చేశారు.

శ్రీ త్రివేది ప్రసంగిస్తూ తాను గవర్నర్ అయినప్పుడు ఆంధ్రలోని పరిస్థితులు అస్థిరంగా వున్నాయనీ, గత మూడు సంవత్సరాల్లో తగినంత పురోభివృద్ధి జరిగిందని అన్నారు. ఆంధ్రులంతా తాము ముందు భారతీయుల మనుకోవాలని ఉద్బోధించారు.

అర్ధకుంభమేలా

లక్నో, మార్చి 4

హరిద్వారంలో ఏప్రిల్ నెలలో అర్ధకుంభమేలా జరుగుతోంది. దానికి దేశం నలుమూలలనుంచీ పన్నెండు లక్షలమంది రానున్నారని ప్రభుత్వం భావిస్తోంది. వారికి తగువసతులు ఏర్పాటుచేయడంకోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి 26 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయట.

ఆంధ్రప్రభుత్వ ప్రెస్, కర్నూలు

టెండరు నోటీసు

6/16 గ్రేడ్‌గల మానో మెటల్ 5 టన్నులు, మరియు 8/13 గ్రేడ్‌గల లినో మెటల్ 5 టన్నులు, కర్నూలులోనున్న ప్రభుత్వ ప్రెస్ వారికి యఫ్. ఒ. ఆర్. కర్నూలు నకు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు, ప్రభుత్వ ప్రెస్, సూపరింటెండెంటు గారిచే కోరబడుచున్నవి. టెండర్లు, స్పష్టంగా సీల్డు చేయబడిన కవరులలో వుంచి, "ప్రభుత్వ ప్రెస్, కర్నూలు వారికి మానో మరియు ల

నేటి సమాజంలో వర్గవైరుధ్యాలు లేవనుకోవడం గుడ్డితనం

భారత వాణిజ్యవేత్తల సభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 4

నేడు మన సమాజంలో వర్గచైతన్యమూ, వర్గ స్పర్ధా కూడా వున్నాయి. లేవనుకొని కండ్లు మూసుకొన్నంత మాత్రాన అవి లేకుండాపోవు. అని ప్రధాని నెహ్రూ భారత వాణిజ్యపరిశ్రమమండలుల సమాఖ్యలో ప్రసంగిస్తూ చెప్పారు.

(ప్రధాని నెహ్రూ ప్రసంగాన్ని అందినంత వరకూ నిన్ననే పాఠకులకు సమర్పించాం. ఇప్పుడా ప్రసంగం లోని మిగతాభాగాలను ఇస్తున్నాం.) (॥సం॥)

నూతన ఆలోచనా విధానాన్ని గురించి ఆయన మాట్లాడుతూ యిలా అన్నారు:

"అణుశక్తివలన ప్రపంచంలో నూతన పరిస్థితులు ఉత్పన్నమైనాయి. వాటి ఫలితంగా ప్రపంచ సమస్యలలోనే గుణాత్మకమైన మార్పులు వచ్చాయి. అటం, హైడ్రోజన్ బాంబులు కేవలం విధ్వంసకరమైనవని చెప్పడంతో సరిపోదు. అవి ఆర్థిక, రాజకీయ రంగాల్లో కూడా గొప్ప మార్పులను తెచ్చాయి. ఒక రకమైన విప్లవ పరిస్థితులు ఏర్పడ్డాయి. మనలో చాలా మందికి ఈ పరిస్థితులను త్వరితగతిని అర్థం చేసుకొని అందుకనుగుణంగా ఆలోచించడం చాల కష్టమై పోతున్నది కూడా.

"పాత విధానాలను మాత్రమే దృష్టిలో వుంచుకొని మామూలు పద్ధతులలో ఆలోచించడం ఒకరకం. మరొకటి: మార్పుల కనుగుణ్యంగా ఆలోచించడం. రెండూ అవసరమే. ప్రపంచం త్వరిత గతిని మారిపోతూ వుండగా చలనంలేకుండా వుండటం సరికాదు. అదేవిధంగా ఒక ప్రధానమైన మార్పువచ్చినప్పుడుకూడా పాతరకపు పిడివాదాన్నే చేస్తూ తాము గొప్ప విప్లవకారులమని అనుకోవడం వలనకూడా గొప్ప ప్రమాదంవుంది. చలనంలేని మనిషి పూర్తిగా అభివృద్ధి నిరోధకుడే కావచ్చు. కాని తాము విప్లవకారులమని చెప్పుకొనే కొంతమందికూడా అంత ఎక్కువగానే అభివృద్ధినిరోధకులు కావచ్చు. ఎందువల్లనంటే ప్రపంచం మారిపోతున్నదనే విషయాన్ని మరచిపోయి వారు తమ పిడివాదాన్నే పట్టుకొని వ్రేలాడుతారు.

పాతసిద్ధాంతాలకు విలువలేదు

బాగా అభివృద్ధిచెందిన దేశాల్లోని పెట్టుబడిదారీ విధానానికీ, యూరోపియన్ క్రిందట వున్న పెట్టుబడిదారీ విధానానికీ చాలా తేడా వుంది. పెట్టుబడిదారీ విధానం పూర్తిగా మారిపోయింది. పెట్టుబడిదారీ విధానాన్ని గురించి అనేక సిద్ధాంతాలు – అని పెట్టుబడిదారీ విధాన అనుకూలురు చేసినవి కానీయండి లేక దాని వ్యతిరేకులు చేసినవి కానీయండి – సరియైనవి కావని రుజువైనాయి. యూరోపియన్ క్రిందట తప్పనిసరి అనుకున్నవి ఇప్పుడు కాకుండా పోతున్నాయి.

"అలాగే సోషలిజం, కమ్యూనిజాల విషయం తీసుకొందాం. ఖచ్చితంగా పెట్టుబడిదారీ దేశాలు అనుకొన్నవి కూడా ఎవరు ఎంత కాదన్నా సోషలిస్టు పద్ధతికి మారుతున్నాయి. అదు నిక సమాజంలో ఇలా కావడం అనివార్యం.

"అలాగేపరిష్కార మార్గాలు ఒకటిగానే వుంటాయనుకోవడం కూడా పొరపాటే. ఆయా దేశాల భౌతిక పరిస్థితులను గమనంలోకి తీసుకోవాలి. అసలూ ఆఫ్రికాల్లో పరిస్థితులు వేరువిధంగావుంటే పరిష్కార మార్గాలుకూడా తదనుగుణ్యంగానే మారవలసి వుంటుంది."

సోవియట్ విధానాల్లో మార్పులు

సోవియట్ యూనియన్ లో జరుగుతున్న అతి ముఖ్యమైన మార్పులను సభికుల దృష్టికితీస్తూ శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

"సోవియట్ యూనియన్ విధానంలో ఒక కొత్త పోకడ ప్రవేశపెట్టబడింది. అయితే దాని వివరాలను గురించికాని, దాని మంచిచెడ్డలను గురించి కాని నేను మాట్లాడటం లేదు. నేను చెప్పవలచింది ఒక్కటే. అదేమంటే; ఆర్థిక సిద్ధాంతాల విషయంలో అటూ ఇటూ లెక్కడానికి యిష్టపడకుండా సిద్ధాంతానికి అత్యంత ప్రాముఖ్యతే నిచ్చే దేశం కూడా తమ సిద్ధాంతాలను, దృక్పథాలను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వారు ఏమిచేశారు, ఏమి చేయలేదన్నది మనకు ముఖ్యంకాదు. వివిధ సమస్యలపట్ల తమ పాత దృక్పథాలను మార్చుకోకుండా యథాతథంగానే వుంచుకోరాదని నేడు వారు భావిస్తున్నారు. నూతన ఆలోచనా విధానం అవసరమైన యుగంలో తామున్నామని వారు గుర్తించవలసి వచ్చింది. అందువలన సహజంగా వారు తమ ఆలోచనా విధానానికి కొన్ని సూత్రాలను, అనుభవాలను ప్రాతిపదిక చేసుకోవలసి వచ్చింది.

అలాగే మన ఆలోచనా విధానం కూడా వేరు విధంగా వుండాలనిమనం గుర్తించాలి. నూతన పరిస్థితులు కనుగుణ్యంగా మన ఆలోచన లుండాలి. ఈమార్పు ఆకస్మాత్తుగావచ్చినది కాదు. అందువలన ఘోరమైన విధ్వంసానికీ, మహత్తరపురోగమనానికీమధ్య మనకు ఏదికావాలో నిర్ణయించుకోవాలి.

అందరికీ సమానమైన అవకాశాలు

మరొక విషయాన్నికూడా మనం గుర్తించాలి. పిడివాదం మనలో ప్రవేశించినదా యింకమనకు కనబడే దేమీవుండదు. ఆర్థిక సిద్ధాంతాలను పిడివాదంచేస్తే చూరవ మన చేతిలో నుండి పోతుంది. ఇక పాతనినాదాలను, మంత్రాలను జపించడమే అవుతుంది. మనఆశయం భారతదేశంలో 36 కోట్ల ప్రజల అభ్యుదయమై వుండాలి. వివిధ వర్గాల మధ్య ప్రస్తుతమున్న అసమానత్వాన్ని తొలగించాలి. ఆదాయాల్లో, అనుభవాల్లో యింత హెచ్చుతగ్గులుండటం ఆర్థికంగా రాజకీయంగా తప్పు. ప్రతి ఒక్కరికి సమానమైన అవకాశం వుండాలి. ఒకరు ఆ అవకాశాన్ని బాగా ఉపయోగించుకోవచ్చు; మరొకరు అంతగా వుపయోగించుకో లేకపోవచ్చు. అది వేరే విషయం. ఇది ఒక్కభారతదేశానికేకాదు. ప్రపంచానికంతటికీవర్తిస్తుంది. ప్రపంచంలోకొన్ని హోట్లువిపరీతంగా సంపదలుండటం, మరికొన్నిహోట్లదారిద్ర్యం తాండవించడం ఎన్నాళ్ళో సాగే విషయం కాదు. గతంలో ఇది సాగివుండవచ్చు. కాని ఇప్పుడు ప్రపంచం మారింది. అందువలన యీ అసమానత తగ్గించకతప్పదు. అయితే ఇందుకు కొంతకాలం పట్టవచ్చు. కాని ప్రపంచంలో కొందరు భోగాలు అనుభవిస్తూ, తమకు గల సంపదను దుబారా చేస్తూ వుండగా మరికొందరు మామూలు జీవితావసరాలు కూడా లేకుండా బాధపడుతూ వుంటే ప్రమాద పరిస్థితులు తప్పకుండా యేర్పడతాయి. భోగాలను అనుభవించడం తప్పనిసేననను. కాని ఒకవైపున కొందరికి జీవనమే గడవకుండా బాధపడుతున్నప్పుడు ఈ భోగాలకు ఏ మాత్రం స్థానంలేదు. అది సంఘవ్యతిరేక మని పించుకొంటుంది. ప్రమాద పరిస్థితులకుసహితం దారితీస్తుంది.

కాని నేటి ప్రపంచంలో అసమానత్వాలను తొలగించేందుకు బదులు అందుకు వ్యతిరేకంగా కూడా జరుగుతున్నది. వైపిల్లో చెప్పినట్లు ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. పేదలు మరింతగా నిరుపేదలవుతున్నారు. సహజంగానే భాగ్యవంతమైన దేశాలు త్వరితగతిని పురోగమించుతున్నాయి. అందువలన అసమానత్వం యింకా హెచ్చవుతున్నది. ఇది మనదేశ అంతరంగికి వ్యవహారాల్లోకూడా జరుగుతున్నది. ఆర్థికాభివృద్ధిలో కొన్ని రాష్ట్రాలు ముందుకు పోతుండగా మరికొన్ని వెనకబడుతున్నాయి. ఇలా జరగడం పొరపాటు. ప్రధానంగా మనం అట్టడుగున్న ప్రజలను ఉద్ధరించడానికి పూనుకోవాలి.

ప్రపంచాన్ని నేడేమిటింటున్న సమస్యలన్నింటినీ శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకోడానికి యత్నించాలి. ఇదేసూత్రాన్ని జాతీయ రంగంలో కూడా అనుసరించాలి. అది రాజకీయం కానీయండి, ఆర్థిక విషయం కానీయండి లేక సాంఘికమే కానీయండి.

వర్గాలు - వర్గపోరాటాలు

నేడు సమాజంలో వర్గ చైతన్యం, వర్గస్పర్ధలూ వున్నాయి. అవి లేనట్లు కండ్లు మూసుకొన్నంత మాత్రాన అవి లేకుండాపోవు. కొందరు వైనారి పబ్లిక్ సు గుర్తించనంత మాత్రాన అది ప్రపంచములో నుండి అదృశ్యమైపోలేదుకదా! అలాగే కొందరు చూడనిరాకరించినంతమాత్రాన సమాజంలో వర్గ వైరుధ్యాలు లేకుండాపోవు. ఆ వైరుధ్యాలను తొలగించడానికి పరిష్కార మార్గాన్ని కనిపెట్టాలి. ఆ వైరుధ్యాలకు గల కారణాలను తొలగించడానికి యత్నించాలి.

"పాతకాలంలో లాగా లాకౌట్లు, సమ్మెలు నేడు పనికిరావు. సమస్యలను సహకార దృష్టితో శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. సమ్మెలూ, లాకౌట్లూ జాతీయ పురోగమనానికి అడ్డుపడతాయి. గతంలో కార్మికుల చేతుల్లో సమ్మె ఒకటే ఆయుధంగావుండేది. సమ్మె అనే ఆయుధం వారిచేతిలో లేకపోతే వారు సాధించుకున్న అనేక హక్కులు, సౌకర్యాలు నేడుండేవి కావు. కాని యిప్పుడు కాలంమారిపోయింది. ఒకరినొకరు దెబరించుకొనే ఆ పద్ధతి నేడు పూర్తిగా పొరపాటు. ఈ వర్గవైరుధ్యాలను ఎలా తొలగించగలమనేదే నేడు మనం ప్రధానంగా ఆలోచించాలి. మధ్యవర్తిత్వ పరిష్కారం, తదితరమార్గాలువున్నమాటనిజమే. అయితే ఇవి తాత్కాలికం మాత్రమే. చివరికి మనం ఈ వైరుధ్యాలకు గల కారణాన్ని తొలగించాలి. వర్గ వైరుధ్యాలకు అవకాశమిచ్చే సమాజ స్వరూపాన్నే మార్చాలి.

"వర్గ వైరుధ్యాలు లేని సమాజం వున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. దానినే సోషలిస్టు సమాజమంటాం. ఆ సమాజంలో వర్గాలు క్రమంగా లేకుండా పోతాయి. కాబట్టి మనకు సోషలిస్టు సమాజం కావాలని నేనంటున్నప్పుడు అస్పష్టమైన నినాదంగా మీరు పరిగణించరాదు. సోషలిస్టు సమాజస్థాపన అవసరమనీ, తప్పనిసరి అని మేము భావిస్తున్నాం. అంటే కంటే వేరే పద్ధతులేవీ లేవు కూడా.

"కాలం గడుస్తున్నకొద్దీ ప్రపంచమంతా తప్పనిసరిగా సోషలిస్టు సమాజం వైపుకు మరలవలసిందే. ప్రపంచంలో అత్యంత ఉన్నతి శ్రేణికి చెందిన పెట్టుబడిదారీ దేశాలు సహితం సోషలిస్టు ఆర్థికవిధానంవైపుకే క్రమక్రమంగా మళ్ళుతున్నాయి. అయితే ఆ విషయాన్ని వారిప్పుడు పొప్పుకోకపోవచ్చు. ఈ వర్గ వైరుధ్యాలకూ, అణుశక్తి ద్వారా విడుదలైన యీ బ్రహ్మాండమైన శక్తులకూ సోషలిజం తప్ప వేరు పరిష్కారమార్గం లేదు. ఈ బ్రహ్మాండమైన శక్తులను పైనేటి వ్యక్తుల చేతుల్లో వుంచడానికి వీలు లేదు. వారు మంచివారు కావచ్చు, చెడ్డవారు కావచ్చు, లేక పచ్చి దుర్మార్గులు కావచ్చు. ఈ ఆయుధపు ప్రపంచంలో యీ బ్రహ్మాండమయిన శక్తిని వ్యక్తుల చేతుల్లో వుంచి, మానవజాతిని ఈ బాంబుల ద్వారా బెదరించే అవకాశం వారికివ్వడం పనికిరాదు. మనం నూతన దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఆ దృక్పథాన్ని అనుసరిస్తే తప్పనిసరిగా సోషలిస్టు సమాజ స్థాపన జరిగితీరుతుంది.

"సోషలిస్టు" పదప్రయోగం

"మతంలోగాని, ఆర్థికశాస్త్రంలోగాని మనం పిడివాదాన్ని పట్టుకొని కూర్చోరాదు. దానివలన ఎవరికీ మంచి జరుగదు. ఇటీవల పత్రికల్లోనూ, ఇతరత్రానూ వచ్చిన వ్యాఖ్యలను నేను గమనించాను. ఏడాది క్రిందట "సోషలిస్టు తరహా సమాజమన్నా"రనీ, ఇప్పుడేమో "సోషలిస్టు సమాజమనే" అంటున్నారని విమర్శిస్తున్నారు. ఇలాంటి విమర్శనలు చేసే ముందు వారు వాస్తవాన్ని కొంచెం గమనించాలని కోరుతున్నాను. ఆవడి కాంగ్రెసు మహాసభలో తీర్మానం ఆమోదించినప్పుడు ఒక తీర్మానంలో "సోషలిస్టు తరహా"సమాజమనివాడినమాటనిజమే. అప్పుడే ఆమోదించిన మరికొన్ని తీర్మానాల్లో "సోషలిస్టు" సమాజమనే పదాన్నే ఉపయోగించాం. అయితే రెండు పదాలను ఎందుకు ఉపయోగిస్తున్నారని మీరు అడగడం సబబే. అయితే అది తీర్మానరచనకు సంబంధించిన విషయం. కాని ఆ రెండు మాటలకు భేదం వున్నదని మేమనుకోలేదు. అందువలన ఆ పదాన్ని ఉద్దేశ్య పూర్వకంగా నేడు మార్చిందేమీలేదు."

బ్యాంక్ ఉద్యోగులతగాదా పరిష్కారానికి సూచన

త్రైపాక్షిక సమావేశం జరపాలని పదముగ్గురు పార్లమెంటుసభ్యుల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4

బ్యాంకు ఉద్యోగుల జీతాల కోతపై వచ్చిన తగాదాను పరిష్కరించడానికి, బ్యాంకు యజమానులు, అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘ ప్రతినిధులను సమావేశ పరచాలని పదముగ్గురు పార్లమెంటు సభ్యులు నేడొక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

వారిలా తెలియజేశారు: "ఉద్యోగుల జీతాల కోతమూలంగా బ్యాంకింగ్ పరిశ్రమలో గత ఎనిమిదేళ్ళుగా తగాదా కొనసాగుతుండటం దురదృష్టకరం. 1955లో పారిశ్రామిక తగాదాల (బ్యాంకింగ్ కంపెనీలు) నిర్ణయ చట్టం చేసినతర్వాత, బ్యాంకుల డిపాజిట్లు, ఆదాయం, నికరలాభాలు కోట్ల మేరకు పెరిగిపోయాయి. బ్యాంకింగ్ పరిశ్రమ అన్నివిధాలా బాగుపడింది.

"బ్యాంకు ఉద్యోగుల జీతాలలో మళ్ళీ ఏప్రిల్ 1956 లో బ్యాంకు యజమానులు కోతపెడతారని మాకు తెలియవచ్చింది. ఈ పరిస్థితిలో ప్రభుత్వం జోక్యంచేసికొని, బ్యాంకు యజమానులు ఉద్యోగుల జీతాలలో కోతలు రద్దుచేసేట్లు, ఇక కోత పెట్టకుండావుండేట్లుచూడటంఅత్యవసరం. ఆ విధంగా చేసినపుడే, మనదేశ ఆర్థిక విధానంలో ముఖ్యభాగమైన బ్యాంకింగ్ పరిశ్రమలో శాంతి నెలకొంటుంది.

"అందుచేత బ్యాంకుల, అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రతినిధులను సమావేశపరచి, వారితో త్రైపాక్షిక సమావేశంజరిపి, ఈ తగాదాను పరిష్కరించవలసిందిగా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము."

శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, యస్. యస్. మజుందార్, టి. బి. విఠల్‌రావు, రాజబహదూర్‌గౌడ్, ఆనందనంబియార్, చెలికాని రామారావు, కడియాల గోపాలరావు, వీర మాచనేని ప్రసాద్, జె. వి. కె. వల్లభరావు, వై. ఈశ్వరరెడ్డి, కోండ్రు సుబ్బారావు, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డిగారలు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

నెహ్రూ - సెల్విన్ లాయిడ్ సంప్రతింపులు సమాప్తం

న్యూఢిల్లీ, మార్చి 4

రెండురోజులుగా భారత ప్రధాని నెహ్రూ బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్‌ల మధ్య జరుగుతున్న సంప్రతింపులు ఈ వేళ సాయంత్రం మూడు గంటల సమావేశంతో సమాప్తమయ్యాయి.

మైసూర్ పంచాయితీ ఎన్నికల్లో నోటి వోటు

ఖాయపరుస్తూ ప్రభుత్వ గజెట్ ప్రకటన

కర్నూలు, మార్చి 4

మైసూరు పంచాయితీ ఎన్నికలలో ఓటర్లు నోటిమాట ద్వారా తామెవరికి ఓటుచేసేదీ, బ్రిస్టైలింగ్ అధికారుకు తెలియజేసే విధానాన్ని ఖాయపరుస్తూ, ఆంధ్రప్రభుత్వం నిన్న అసాధారణ గజెట్‌లో ప్రకటించింది.

ఈ నోటి ఓటింగును ప్రవేశపెట్టడానికి నిర్ణయించినట్లు కొంత కాలం క్రిందే ప్రభుత్వం పంచాయితీ చట్టం క్రింద ముసాయిదా నిబంధనలు ప్రకటించింది. వాటిపై ప్రజాభిప్రాయాన్ని కోరింది. ప్రజాసంస్థలు, వివిధ పార్టీల ప్రముఖులు ఈ విధానాన్ని నిరసిస్తూ విజ్ఞాపనలు చేసినప్పటికీ, వాటిని ఖాతరు చెయ్యకుండా ఇప్పుడు ప్రభుత్వం ఆ నిబంధనలను ఖాయపరుస్తూ ప్రకటించింది.

"మైసూరుతో కూడిన విశాలాంధ్ర"

కేంద్రమంత్రి కృష్ణప్ప విజ్ఞప్తి

కర్నూలు, మార్చి 4

ఆంధ్రులు తమ లక్ష్యంగా పెట్టుకొన్న విశాలాంధ్ర కంటే మరింత పెద్ద విశాలాంధ్ర కోసం ప్రయత్నించాలని నేడిక్కడ కేంద్ర ఆహార శాఖా ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప అన్నారు.

ఆ విశాలాంధ్రలో మైసూరును కూడా చేర్చుకోవాలని ఆయన అభ్యర్థించారు.

శ్రీ కృష్ణప్ప మైసూరుకు చెందిన వారు.

కేరళ రాష్ట్రానికే ఇప్పటికీ సుముఖత

శ్రీ గోవిందమీనన్ ప్రకటన

త్రివేండ్రం, మార్చి 4

కేరళరాష్ట్ర నిర్మాణాన్నే తాని ప్పటికీ కోరుతున్నానని, తిరువాన్కూర్ కొచ్చిన్ ముఖ్యమంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్ మలబార్ నుంచి వచ్చి తనను కలుసుకున్న విక్యకేరళ ప్రతినిధి వర్గానికి తెలియజేశారు.

ఫిబ్రవరి 24న కాలికట్‌లో జరిగిన విక్యకేరళ సదస్సు నిర్ణయాలు సారం, కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇంబీచిబావా నాయకత్వాన యీ ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కలుసుకున్నది. వారితో మాట్లాడుతూ శ్రీ గోవిందమీనన్, బహుభాషా రాష్ట్రాల నిర్మాణావకాశాలను పరిశీలించవలసిందిగా, ప్రధానమంత్రి చేసిన సూచనను ఆలోచించడం మినహా, కేరళరాష్ట్ర నిర్మాణాన్ని వదలుకోలేదన్నారు.

ప్రథమ ప్రణాళిక తెచ్చిన అసమానత్వం

న్యూఢిల్లీ, మార్చి 4

ప్రథమ పంచవర్ష ప్రణాళిక క్రింద అమలు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సాంఘిక, ఆర్థిక అసమానత్వాలను హెచ్చుపరచేశాయని, ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు అభిప్రాయం వెలిబుచ్చారు.

ఉపమంత్రిగా నియమించబడిన సందర్భంలో శ్రీ భగత్‌ను అభినందించడానికి ఢిల్లీ వెనుకబడిన జాతుల సంఘంవారు, నేడొక సభ ఏర్పాటు చేశారు. ఆ సందర్భంలో ఆయన పై విషయం చెబుతూ, కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో ఈ అసమానత్వం మరీ విస్తారంగా కనబడుతోందన్నారు. సాంఘికంగా, ఆర్థికంగా ముందున్నవారు, ప్రభుత్వం ఇచ్చే మేలుకరం విద్యాలను, పరికరాలను, ఎరువులను ఉపయోగించుకోగా, వెనుకబడిన జాతులవారు ఎదుగుబొదుగు లేకుండా ఉండిపోయారన్నారు. అయితే దేశం సోషలిస్టు సమాజంవైపు పురోగమించేకొద్దీ ఈ పరిస్థితి అంతం కావచ్చునన్నారు.

ఆర్థికమంత్రి దేశముఖ్, హోంశాఖ మంత్రి శ్రీ దాతార్, వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్‌లు కూడా ఈ సభలో ప్రసంగించారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల దిగుమతి

ప్రజాసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 3

పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న ఆయుధాల ఎగుమతి విషయమై అమెరికా విదేశాంగకార్యదర్శి డల్లస్‌తో తాను చర్చించేదీ లేనిదీ, తెలియచేయటానికి ప్రధాని నెహ్రూ నేడు ప్రజాసభలో నిరాకరించారు.

త్వరలో జాన్‌ఫాస్టర్ డల్లస్ న్యూఢిల్లీరానున్నారు. ఆ సందర్భంలో మీ విషయం 'డల్లస్‌తో ప్రస్తావిస్తారా' అని హోయిత్‌రామ్ గిద్వాని నేడు ప్రజాసభలో ప్రధానిని ప్రశ్నించారు. అందుకు సమాధానంగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "పాకిస్తాన్‌కు అమెరికానుండి ఆయుధాల దిగుమతి అవుతున్న విషయం నాకు తెలుసు. అవి ఎంతమొత్తంలో దిగుమతి అవుతున్నాయో మాత్రం ఖచ్చితంగా నేను చెప్పలేను. ఇక అమెరికా విదేశాంగ కార్యదర్శితో ఈ విషయమై నేను చర్చిస్తానా అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వనక్కరలేదు" అని నెహ్రూ అన్నారు.

సమాచార సేకరణ సంస్థలు

ప్రజాస్వామ్య రాజ్యంలో అత్యవసరమని శ్రీ పణిక్కర్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 3

ప్రజాస్వామ్యం జయప్రదం కావాలంటే వాస్తవ సమాచార సేకరణ సంస్థలు అత్యవసరమని సర్దార్ పణిక్కర్ నేడు తెలియజేశారు.

కీర్తిశేషులైన దివాన్ చంద్ స్థాపించిన సమాచార సేకరణ సంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ పణిక్కర్ ఇంకా ఇలా అన్నారు:

"కాంగ్రెస్ ప్రతిపక్షంలోఉండగా ఈసంస్థ ప్రారంభమైంది. నేడు కాంగ్రెసు అధికారంలో ఉంది. కనుక ఈసమాచార సేకరణ సంస్థను మరింతగా వృద్ధిచెయ్యాలి. సంస్థను ప్రారంభించిన లాలాదివాన్ చంద్ గొప్పచేతిశక్తుడు" అని శ్రీ పణిక్కర్ తెలియజేశారు.

పోషలిస్టు పార్టీలోని నిర్మాణ బలహీనత

తొలగించుకోవాలని లోహియా హెచ్చరిక

లక్నో, మార్చి 3

సోషలిస్టుపార్టీ విధానం, కార్యక్రమం, తీవ్ర ధోరణిలో ఉన్నప్పటికీ, పార్టీ లక్ష్యాలను సాధించటంలో పార్టీ విఫలమౌతూనే ఉన్నదని నిర్మాణ బలహీనతే ఇందుకు కారణమని డాక్టర్ రామమనోహర్ లోహియా నేడొక పత్రికాగోష్ఠిలో అన్నారు.

సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశానంతరం ప్రసంగిస్తూ డాక్టర్ లోహియా ఇంకా ఇలా అన్నారు:

"పార్టీలో నిర్మాణలోపం హెచ్చుగా ఉంది. ఇది మా ప్రధాన బలహీనత. సభ్యులను చేర్పించటంలోను, అధ్యయన కార్యక్రమం సాగించటంలోను మేము చాలా వెనుకబడుతున్నాము" అని డాక్టరు లోహియా అన్నారు.

రిటైర్డు సుప్రీంకోర్టుజడ్జి శ్రీ యస్. చంద్రశేఖర అయ్యర్ తాత్కాలికంగా సుప్రీంకోర్టు జడ్జిగా నియమించబడ్డారు.

జోర్డాన్‌లో ఆనంద ప్రదర్శనలు

గ్లబ్‌ని బర్తరఫ్ చేసినందుకు

అమ్మాన్, మార్చి 3

జనరల్ జాన్ బాగ్జ్‌ని ఆరవ తేదీన సైన్యాధ్యక్షత్వంనుంచి బర్తరఫ్ చేసినందుకు పలస్తీన్ రాజులు కొనియాడుతూ, వేలాది మంది ప్రజలు నేడు పతాకాలను పట్టుకొని, జాతీయ గీతాలు పాడుతూ, అమ్మాన్ వీధులలో ప్రదర్శనలు జరిపారు.

జోర్డాన్ సైన్యాన్ని పూర్తి అరబ్ సైన్యంగా మార్చినందుకు, గ్లబ్‌ని బర్తరఫ్ చేసినందుకు, రాజును అభినందిస్తూ జోర్డాన్ పార్లమెంటు ఉభయ సభలు తీర్మానించాయి.

గ్లబ్ బర్తరఫ్‌కి కారణాలు పేర్కొంటూ బేరూతలేం రేడియో, అతడు అరబ్ సేనను బలహీనపరచ ప్రయత్నించాడన్నది. ఇజ్రాయిల్ బలాన్ని పొగడుతూ, అరబ్ సేన బలహీనతను నొక్కిచెబుతూ ఉపన్యాసాలిచ్చాడన్నది.

జోర్డాన్‌కు సిరియా అభినందన

డమాస్కస్, మార్చి 4

జోర్డాన్ సైన్యాన్ని బ్రిటిష్ ఆధిపత్యంనుంచి విముక్తి చేసినందుకు జోర్డాన్ పార్లమెంటును అభినందిస్తూ సిరియా పార్లమెంటు నేడొక కేబుల్ పంపింది. "జాతీయపోరాటరంగాలన్నిటిలోను, జోర్డాన్ సరసన సిరియా ప్రజలు నిలబడడానికి సంసిద్ధంగా వున్నారు" అని కూడా ఈ కేబుల్ తెలిపింది.

గ్లబ్ బర్తరఫ్‌కి కారణాలు

జోర్డాన్ రేడియో వివరణ

లండన్, మార్చి 3

జోర్డాన్ ప్రభుత్వపు అరబ్బు లీజియన్ సర్వసేనానిగా ఉండిన బ్రిటిష్ సైనికాధికారి జనరల్ జాన్ గ్లబ్‌ని బర్తరఫ్ చేయడానికి కారణం అతనికీ జోర్డాన్ మంత్రివర్గానికీ రాజకీయ సైనిక విషయాల్లో అభిప్రాయ భేదాలు రావడమే అని జోర్డాన్‌లోని రామల్లా రేడియో తెలిపింది.

"హుస్సేన్ రాజు అధికారంలోకి వచ్చినపుడే, ఇతనిని తొలగించాలనే ఉద్దేశం ఏర్పడింది. సైన్యంలోప్రమాదకరమైన వర్గాలు ఉన్నాయనే విషయాన్ని హుస్సేనురాజు గుర్తించారు. కాని సైన్యంపై పెత్తనం జనరల్ గ్లబ్ చేతిలో ఉన్నంతకాలమూ, ఆ ప్రమాదాలను తొలగించడం సాధ్యపడదనే విషయాన్నికూడా గుర్తించారు.

"ఈ సైన్యం ఇంతకాలమూ దేశానికీ, ప్రజలకూ అప్రతిష్ట తెచ్చిపెట్టే సాధనంగానే ఉపయోగపడుతూ వచ్చింది. అలా కాకుండా దానిని సక్రమమార్గంలో ఉపయోగపర్చాలని హుస్సేన్ రాజు నిశ్చయించుకున్నారు.

"పలస్తీనిని చక్కబరచడనీ, సైన్యంలో ముఖ్య వ్యవహారాలను యువక ఉద్యోగులకు అప్పగించమనీ హుస్సేన్‌రాజు గ్లబ్‌ని ఎన్నోసార్లు ఆదేశించారు. అంతే కాకుండా ఖర్చులనుకూడా తగ్గించమని కోరారు. సైనిక ఖజానాపై తనకుగల పెత్తనాన్ని ఉపయోగించుకొని గ్లబ్ విపరీతంగా దుబారాఖర్చు సాగించాడు" అని రామల్లా రేడియో తెలిపింది.

జోర్డానునుండి బయటుదేసిన జనరల్ గ్లబ్ నేడు లండన్ చేరుకున్నాడు.

అరబ్ రాజ్యాధినేతల సమావేశం

ఈవారం కెయిరోలో

కెయిరో, మార్చి 4

ఈజిప్ట్, సౌదీ అరేబియా, సిరియా, జోర్డాన్ రాజ్యాధిపతులు ఈ వారంలో కెయిరోలో సమావేశమై, మధ్య ప్రాచ్య రాజకీయ, సైనిక పరిస్థితిని సమీక్షిస్తారని దౌత్య వర్గాలనూ నేడిక్కడ పేర్కొన్నారు.

ఈ సంభాషణలలో ఈజిప్ట్ ప్రధాని నాజర్, సౌదీ అరేబియా రాజు సౌద్, సిరియా అధ్యక్షుడు ఖుద్రీఎల్ కౌవాత్లీ, జోర్డాన్ రాజు హుస్సేన్ పాల్గొనవచ్చు.

జోర్డాన్‌పై ఎట్టి దురాక్రమణ జరిగినా తమపైనే దురాక్రమణ జరిగినట్లు భావిస్తామని, వెంటనే జోర్డాన్‌కి సహాయ పడతామని మీరు ప్రకటించుతారట.

జోర్డాన్‌కి బ్రిటన్ ఏటా యిచ్చే ఆర్థిక సహాయానికి మారుగా తాము తక్షణ సహాయం ఇస్తామని కూడా ఈజిప్ట్, సౌదీ అరేబియా, సిరియాలు ప్రకటించవచ్చు.

జాన్ గ్లబ్ బర్తరఫ్‌తో ఈ అరబ్ నాయకుల సమావేశానికి ప్రాముఖ్యత వచ్చిందంటున్నారు.

హెచ్చరిక

జగ్గయ్యపేట సబ్ తాలూకా, నరసాయి గ్రామంలోగల సర్వే నెంబరులోగల 44,45/2 మరియు 41,211,5 మరియు 8వ గల భూములలో వాగ్దానాలు అయిన కర్నూలు జిల్లా, ఆదోని గ్రామకాపురస్థుడైన యస్. జి. లక్ష్మయ్యశెట్టి అండ్ సన్స్ మార్కు యినుపరాయి (Iron Ore) మైనింగ్ చేయుటకుగాను కొక్కుకిల్లి యున్నారు గాన సదరు భూములను ఎవరైనా లీజుకుగాని, ఖరీదుకుగాని, మైనింగ్ హక్కులు కొన్నయెడల లేదా సదరు భూములపై నిల్వయున్న యినుపరాయి (Iron Ore) ఖరీదు చేసినగాని వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడునని హెచ్చరింపబడినది.

కె. వెంకట్రామయ్య., అడ్వకేటు
గుంటూరు, 5-3-56

వెళ్ళిపోయినాడు

బుట్టిజాన్యూల్, వయస్సు 10సం॥ ఎర్రగా, బక్కపల్చగా వుండి క్రాఫ్ వుంటుంది. 7వ తరగతి చదువుకొంటూ బడికి వెళ్ళి యింటికి తిరిగి రాలేదు. కుడి చెవి దగ్గరగా దవడమీద కాల్చిన మచ్చ. తెలుపు చొక్కా, పొగాకు రంగు నిక్కర్ వేసుకున్నాడు. ఈ గుర్తులుగల కుర్రవాణ్ణి జాడ తెలిసినవారికి తగిన బహుమతి యివ్వగలం.

బుట్టి జాన్,
C/O తాడేపల్లి సిమెంటు ఫ్యాక్టరీ,
తాడేపల్లి, గుంటూరుజిల్లా.

పరస్పర సాంస్కృతిక సంబంధాల పెంపుదల

ఐ. రా. స. సాంస్కృతికశాఖ ఆసియాసభ తీర్మానం

టోకియో, మార్చి 3

ఐ. రా. స. సాంస్కృతిక ఉపసంఘం ఆసియా ప్రాంతీయ సమావేశం నేడిక్కడ ముగిసింది. ఆసియా దేశాలమధ్య పరస్పర సాంస్కృతిక సంబంధాలు పెంపొందాలనీ, తూర్పు పడమర దేశాలమధ